ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

https://prajakalam.com
RNI No.TELTEL/2010/33275

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్
సంప్రదించండి
9010972526

మంగళవారం | 17-12- 2024 సంపుటి: 15 , సంచిక: 258, నిజామాబాద్ పేజీలు: 12, వెల: 3/- ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

Circulated to Hyderabad,Ranagareddy,Nizamabad, Warangal, Mulugu, Shadnagar, Yadadri, Nalgonda, karimnagar, khammam, Medak, Sangareddy, Siddipet, Medchal, Jagityal,Vemulawada

## సభ అజెండాను

# ఇప్పుడే నిర్ణయించండి

## బీఏసీ సమావేశంలో బీఆర్ఎస్ డిమాండ్..



**సభ్యులు సలహాలు ఇస్తారు..**
**స్పీకర్ అజెండాను నిర్ణయిస్తారు**
**సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ**
**నిర్ణయాధికారం స్పీకర్‌దేనన్న బీఏసీ**
**సమావేశం నుంచి బీఆర్ఎస్ వాకౌట్**

హైదరాబాద్, డిసెంబరు 16 (ప్రజాకలం ప్రతినిధి): శాసనసభ శీతాకాల సమావేశాలను ఎన్ని రోజుల పాటు నిర్వహించాలి? ఏయే అంశాలను చర్చకు తీసుకోవాలి? అన్నదానిపై నిర్ణయాధికారాన్ని శాసనసభ 'సభా సలహా సంఘం (బీఏసీ)' స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు వదిలేసింది. శాసనసభ శీతాకాల సమావేశాల నిర్వహణ అజెండాను ఖరారు చేసేందుకు సోమవారం స్పీకర్ అధ్యక్షతన బీఏసీ సమావేశం జరిగింది. ఈ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్, బీఆర్ఎస్ సభ్యులు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, మజ్లిస్ శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ, బీజేపీ శాసనసభాపక్ష ఉప నేత పాయల్ శంకర్, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభలో చర్చకు కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్, బీజేపీ, సీపీఐ సభ్యులు ఆయా పార్టీల తరఫున అంశాలను ప్రతిపాదించారు. సమావేశాలను కనీసం 15 రోజుల పాటు నిర్వహించాలని హరీశ్‌రావు ప్రతిపాదించగా.. 30 రోజుల పాటు జరపాలని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. రోజూ జీరో అవర్ ను చేపట్టాలని కూడా బీఆర్ఎస్ సభ్యులు ప్రతిపాదించారు. అయితే ఆయా పార్టీలు ప్రతిపాదించిన అంశాలను స్పీకర్ పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. సభ ఎన్నిరోజులు నిర్వహించాలన్న దానితో పాటు చర్చించాల్సిన అంశాలపైనా

తరువాయి 2వ పేజీలో...

## కాంగ్రెస్ ఏడాది పాలనపై ప్రజల్లో

# ఎలాంటి వ్యతిరేకతా లేదు



**అమరావతిలో వరద భయం**
**పెట్టుబడిదారులు హైదరాబాద్‌కు**
**ఇక్కడ రియల్ ఎస్టేట్ పెరిగింది**
**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్, డిసెంబరు 16 (ప్రజాకలం ప్రతినిధి): రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో లేవని రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కొత్తగా జిల్లాలను ఏర్పాటు చేయడం కానీ, ఉన్న జిల్లాలను తొలగించేది కానీ లేదని చెప్పారు. ప్రశ్నోత్తరాల సందర్భంగా సోమవారం శాసనమండలిలో బీఆర్ఎస్ సభ్యులు తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, కల్వకుంట్ల కవిత తదితరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి శ్రీనివాసరెడ్డి సమాధానం చెబుతూ.. రాష్ట్రానికి రావలిసిన నిధుల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపగానే వ్యాగన్‌లలో డబ్బుకట్టలు రావని వ్యాఖ్యానించారు. తెలంగాణ దేశంలోని ఒక రాష్ట్రమని రాష్ట్రానికి రావలిసిన నిధుల కోసం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతిపాదనలు రూపొందించి నివేదించడం జరుగుతుందన్నారు. కానీ, కేంద్రంలో ఒక పార్టీ, రాష్ట్రంలో మరో పార్టీ అధికారంలో కొనసాగుతున్న క్రమంలో రావలిసిన నిధుల విడుదల పరిస్థితి ఎలా ఉంటుందో తెలిసిందేనని పేర్కొన్నారు. మీరు (బీఆర్ఎస్) అధికారంలో ఉన్నప్పుడు ఏమేరకు నిధులు తీసుకురాగలిగారో... గతంలో ఎంపీలుగా పని చేసిన అనుభవంలో తె లిసిన విషయమేనని అన్నారు. ఏపీ రాజధాని అమరావతికి వరదలొచ్చాక.. పెట్టుబడిదారులు అక్కడ పెట్టేందుకు జంకుతున్నారంటూ మంత్రి పొంగులేటి.. అసెంబ్లీ లాబీల్లోని తన చాంబర్లో సోమవారం మీడియాతో మాట్లాడుతూ వ్యాఖ్యానించారు. వారు ఇప్పుడు హైదరాబాద్, బెంగళూరుల్లో పెట్టుబడులు పెడుతున్నారన్నారు. ఏపీకి చంద్రబాబు సీఎం కాగానే రియల్ రంగ పెట్టుబడులు అక్కడికి పోతాయన్నది ప్రచారం మాత్రమేనని, వాస్తవంలో హైదరాబాద్ రియల్ వ్యాపారం పడిపోలేదని చెప్పారు. ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక తెలంగాణ రియల్ ఎస్టేట్ రంగంలో కొంత అభద్రతా భావం ఉండేదని, ఇటీవల అమరావతికి వరదలు వచ్చాక అది తొలగి పోయిందని అన్నారు. పెట్టుబడిదారులంతా మళ్లీ ఇప్పుడు తెలంగాణ బాట పట్టారని, గత మూడేళ్ల రాబడులతో పోలిస్తే తెలంగాణలో స్టాంప్స్, రిజిస్ట్రేషన్స్ ఆదాయం పెరిగిందని వివరించారు.

తరువాయి 2వ పేజీలో...

## రాష్ట్రంలో అసెంబ్లీ, లోక్‌సభ

# స్థానాలు పెరుగుతాయి



**సుమారు 34 అసెంబ్లీ, 7 ఎంపీ సీట్లు పెరగొచ్చు**
**రాజకీయాల్లో హుందాతనం ఉండాలి**
**కేటీఆర్, హరీశ్‌కు అది తెలియదు: కోమటిరెడ్డి**

హైదరాబాద్, డిసెంబరు 16 : కేంద్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే జనాభా గణన తరువాత దేశంలో నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుందని, దాంతోరాష్ట్రంలో అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలు పెరుగుతాయని ఆర్ అండ్ బీ, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శాసనసభ విరామ సమయంలో అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మీడియాతో సోమవారం ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. పునర్విభజనతో తెలంగాణలో సుమారు 34 అసెంబ్లీ స్థానాలు, 7 పార్లమెంటు స్థానాలు పెరిగే అవకాశం ఉందని చెప్పారు. జమిలి ఎన్నికలపై కేంద్రం అన్ని అంశాలను సిద్ధం చేసుకుందన్నారు. రాజకీయాల్లో హుందాతనం ఉండాలని, అది చాలా ముఖ్యమన్నారు. కానీ దురదృష్టవశాత్తు కేటీఆర్, హరీశ్‌రావులకు హుందాతనం లేదన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామన్న నమ్మకం లేకనే.. కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని వ్యాఖ్యానించారు. గతంలో కాంగ్రెస్ పార్టీకి ఐదారుగురు సభ్యులున్నా కూడా కాంగ్రెస్ తరఫున భట్టి విక్రమార్క సభకు హాజరయ్యారని,

తరువాయి 2వ పేజీలో...

## జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలపై కేంద్రం

# జీఎస్టీ భారం తగ్గిస్తుందా..?

**- ప్రత్యేక ప్రణాళికను అనుసరిస్తారా..?**
**- పార్లమెంట్ లో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**




ఖమ్మం డిసెంబర్ 16(ప్రజా కలం న్యూస్) ఖమ్మం జీవిత, ఆరోగ్య బీమాల ప్రీమియంలపై వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) భారం తగ్గిస్తారా..? పన్నుల రూపంలో లాభాపేక్ష లేకుండా, వినియోగదారుల పక్షాన ప్రత్యేక ప్రణాళికను ఏమైనా రూపొందిస్తారా..? అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా.. సోమవారం ఈ మేరకు కోరారు. దీనికి కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. రాష్ట్రాలు, కేంద్రం నుంచి ప్రతినిధులతో కూడిన కౌన్సిల్ సిఫార్సుల ఆధారంగా జీఎస్టీ రేట్లు, మినహాయింపులు నిర్దేశించబడినట్లు తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబర్ లో న్యూఢిల్లీలో జరిగిన జీఎస్టీ కౌన్సిల్ 54వ సమావేశంలో జీవిత, ఆరోగ్య బీమాపై జీఎస్టీ సమస్యపై సవివరమైన చర్చల తర్వాత.. కౌన్సిల్ సిఫారసు మేరకు సమగ్ర పరిశీలనకు మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బీహార్ ముఖ్య మంత్రి సామ్రాట్ చౌదరి, లైఫ్, హెల్త్ ఇన్సూరెన్స్ జీఓఎం తమ నివేదికను జీఎస్టీ కౌన్సిల్ కు ఇంకా సమర్పించలేదని అన్నారు. పూర్తి స్థాయి నివేదిక వచ్చిన తర్వాత..ఆరోగ్య బీమా పాలసీలకు పన్ను ప్రయోజనాలపై స్పష్టత వస్తుందని ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి వివరించారు.



**ఈ ఏడాదికి డిటెన్షన్ విధానం రద్దు!**
**- శాసనసభలో మంత్రి దామోదర**

2లో

## కలం కౌంటర్



# కేటీఆర్ మెడకు ఫార్ములా ఈ ఉచ్చు



**నేడో రేపో నోటీసులు.. అరెస్టా?**
**విచారణకు ఇప్పటికే గవర్నర్ ఓకే**

హైదరాబాద్, డిసెంబరు 16: ఫార్ములా ఈ–కారు రేసు వ్యవహారం పూర్తిస్థాయిలో మాజీ మంత్రి కేటీఆర్ మెడకు చుట్టుకోనుంది. ఈ అంశంలో చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని సర్కారు నిర్ణయించింది. ఈ కేసులో కేటీఆర్‌ను విచారించేందుకు ఇప్పటికే గవర్నర్ అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ వ్యవహారాన్ని ఏసీబీకి అప్పగించారు! నేడో రేపో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేయనుంది! ఈ మేరకు క్యాబినెట్‌లో సుదీర్ఘంగా చర్చ జరిగింది! సోమవారం అసెంబ్లీ వాయిదా పడిన తర్వాత మధ్యాహ్నం 4.10 గంటల నుంచి 8 గంటల వరకూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమైంది. ఈ సందర్భంగా ఫార్ములా ఈ–కారు రేసు కేసులో కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ అనుమతి ఇచ్చిన విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ సహచరులకు వివరించారు. ఇందులో జరిగిన అవినీతిపై ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసిన విషయాన్ని మంత్రులకు తెలిపారు. అనంతరం ఈ అంశంపై మంత్రుల అభిప్రాయాన్ని సీఎం తెలుసుకున్నారు. చట్ట ప్రకారమే ముందుకు వెళ్లాలని మంత్రులంతా తమ అభిప్రాయాన్ని స్పష్టం చేశారు. కేటీఆర్‌పై విచారణకు సంబంధించి ఇప్పుడే నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని, ఈ విషయంలో జాప్యం జరిగితే ఉపయోగం ఉండదని మెజార్టీ మంత్రులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినట్లు తెలిసింది.

తరువాయి 2వ పేజీలో...

# సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు

**- కులగణన ఆధారంగా అర్హుల గుర్తింపు: మంత్రి ఉత్తమ్**




హైదరాబాద్, డిసెంబరు 16 (ప్రజాకలం): కులగణన సర్వే నివేదిక ఆధారంగా సంక్రాంతి తర్వాత రేషన్ కార్డులు జారీ ప్రక్రియను ప్రారంభించనున్నట్టు మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సోమవారం వెల్లడించారు. రాష్ట్రంలో కొత్తగా 10 లక్షల రేషన్‌కార్డులు జారీచేయడం ద్వారా 31లక్షల మందికి ప్రయోజనం చేకూరుతుందని ప్రభుత్వం అంచనా వేసినట్టు ఆయన పేర్కొన్నారు. కొత్త కార్డులతో ప్రభుత్వంపై రూ.956కోట్లకు పైగా అదనపు భారం పడుతుందన్నారు. దీంతో పాటు, ప్రస్తుత రేషన్‌కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టనున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం శాసనమండలిలో ఎమ్మెల్సీ కోదండరాం తదితరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి ఉత్తమ్ సమాధానం చెబుతూ.. ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో పేర్లు నమోదు కోసం సుమారు 18లక్షల దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. కాగా, సంక్రాంతి నుంచే రేషన్ ద్వారా సన్నబియ్యం అందించనున్నట్టు ఉత్తమ్ పేర్కొన్నారు. చౌక ధరల దుకాణాల ద్వారా ఇతర నిత్యావసర వస్తువుల పంపిణీ ఆలోచనలేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పడక ముందు ఉమ్మడి ఏపీలో తెలంగాణ ప్రాంతంలో 91,68,231 కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డులు ఉండగా, ఏపీ వారు తమ ప్రాంతాలకు వెళ్లిపోవడంతో 2,46,324 కార్డులు రద్దు అయినట్లు ఉత్తమ్ వివరించారు. అలాగే, 2016 నుండి 2023 వరకు 19లక్షల మంది లబ్ధిదారులను అనర్హులుగా గుర్తించి 5,98,000 ఆహార భద్రత కార్డులను తొలగించినట్టు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 89.95 లక్షల తెల్ల రేషన్ కార్డులతో 2.81 కోట్ల మంది లబ్ధి పొందుతున్నారని ఉత్తమ్ వివరించారు.

## మేము వచ్చాక 54,573

# పోస్టుల భర్తీ

**జాబ్ క్యాలెండర్ ప్రకారమే నియామకాలు: భట్టి**



హైదరాబాద్, డిసెంబరు 16 : రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత నుంచి 55,172 పోస్టులకు నోటిఫికేషన్లు జారీ చేసి, 54,573 పోస్టులను భర్తీ చేపట్టినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశామని, ఇకపై ఖాళీగా ఉన్న ఉద్యోగాలను జాబ్ క్యాలెండర్ ప్రకారం దశల వారీగా భర్తీ చేస్తామన్నారు. మండలిలో సోమవారం ప్రశ్నోత్తరాల సందర్భంగా పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు భట్టి విక్రమార్క సమాధానం చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం గ్రూప్–1లో 563 పోస్టులకు పరీక్ష నిర్వహించినట్టు చెప్పారు. 11,062 ఖాళీలతో డీఎస్సీ నిర్వహించి 10,600 మందికి నియామక ఉత్తర్వులు ఆర్డర్లు ఇచ్చామని తెలిపారు. ఉద్యోగ పరీక్షలన్నీ ఎలాంటి లీక్‌లు లేకుండా.. పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉర్దూ మీడియంలో బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి 'డీ' రిజర్వేషన్ విధానానికి అవకాశం లేదని స్పష్టం చేశారు.

## సభ అజెండాను
# ఇప్పుడే నిర్ణయించండి

మొదటి పేజీ తరువాయి...

సమావేశంలోనే నిర్ణయం తీసుకోవాలని హరీశ్ పట్టుబట్టారు. హైదరాబాద్‌కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రానుండడం, క్రిస్మస్ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని శ్రీధర్‌బాబు చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో సభను ఎన్ని రోజులు నిర్వహించారని నిలదీశారు. ఈ క్రమంలో సుదీర్ఘంగా సమావేశం జరుగుతుండడం, అజెండా ఖరారవకపోవడంపై అసహనం చెందిన అక్బరుద్దీన్ ఒవైసీ సమావేశం నుంచి వెళ్లిపోయారు. బీఏసీలో సభ్యులు సలహా ఇవ్వాలని, నిర్ణయం స్పీకర్ తీసుకుంటారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ క్రమంలో లగచర్ల అంశంపై సభలో చర్చ చేపట్టాలని, ఇతర అంశాలపైనా అజెండాను ఖరారు చేయాలని బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. అదానీ టీ షర్టులతో రాహుల్‌గాంధీ పార్లమెంటుకు వెళ్లారని, ఇక్కడ మాత్రం బీఆర్ఎస్ సభ్యులు అదానీ బొమ్మ ఉన్న టీ షర్టును వేసుకుని వస్తే సభలోకి అనుమతించలేదని హరీశ్ బీఏసీ దృష్టికి తెచ్చారు. సభ నిబంధనల ప్రకారం ప్లకార్డులు ప్రదర్శించడం, అదానీ బొమ్మ ఉన్న టీ షర్టులతో సభలోకి రావడం నిషిద్ధమని, అందుకే అనుమతించలేదని కాంగ్రెస్ సభ్యులు చెప్పారు. బీఏసీ జరగకుండానే సభలో రెండు బిల్లులు ఎలా ప్రతిపాదిస్తారని హరీశ్ ప్రశ్నించారు. అలాగే సభ జరుగుతున్న సమయంలో భూమి లేని వారికి రూ.12 వేల సాయం పథకాన్ని భట్టివిక్రమార్క ఎలా ప్రకటిస్తారని నిలదీశారు. సభలో 9 అంశాలను చర్చకు ప్రతిపాదించిన హరీశ్.. లగచర్ల అంశంపై మంగళవారం చర్చ చేపట్టాలని డిమాండ్ చేశారు. అజెండాను స్పీకరే ఖరారు చేస్తారని శ్రీధర్‌బాబు స్పష్టం చేయడంతో నిరసనగా బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ప్రొటోకాల్ ఉల్లంఘనలపైనా చర్చకు రాగా.. ఇకపై అలాంటివి జరగకుండా చూసుకుంటామని స్పీకర్ హామీ ఇచ్చారు. శాసనసభ సమావేశాలు శుక్రవారం వరకూ జరిగే అవకాశం ఉన్నట్లు అసెంబ్లీ వర్గాలు చెబుతున్నాయి.

**అది స్పీకర్ నిర్ణయిస్తారు: భట్టి**

అసెంబ్లీ నిబంధనల మేరకే బీఏసీ సమావేశం జరిగిందని, బీఆర్ఎస్ సభ్యులు వ్యవహరించిన తీరు సరిగా లేదని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అన్నారు. మీడియాతో ఆయన ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ.. "అసెంబ్లీ ఎన్ని రోజులు నడపాలన్నది స్పీకర్ నిర్ణయిస్తారు. పదేళ్లు పాలించిన వారికి అది కూడా తెలియదా? హరీశ్‌రావు చెప్పినట్లు సభ పనిదినాలు ఉండాలంటే ఎట్లా? గత ప్రభుత్వం ఏం చేసిందన్నది నాకు తెలియదా? ఇప్పుడు కూడా అప్పటిలాగే సభ ఎన్ని రోజులు జరపాలన్నది స్పీకరే నిర్ణయిస్తారు" అని చెప్పారు. శాసనసభను ఎన్ని రోజుల పాటు నిర్వహించనున్నదీ స్పీకర్ మంగళవారం సభలో ప్రకటిస్తారని మంత్రి శ్రీధర్‌బాబు చెప్పారు. వారం పాటు సభ జరిగే అవకాశం ఉందన్నారు.

**బీఏసీ అంటే..**
**బిస్కెట్ చాయ్ భేటీ కాదు: హరీశ్**

సభను ఎన్ని రోజులు నడుపుతామన్నది స్పష్టం చేయకపోవడంతో బీఏసీ సమావేశం నుంచి తాము వాకౌట్ చేశామని హరీశ్ చెప్పారు. కనీసం 15 రోజులు సభను నడపాలని కోరామన్నారు. ఏయే అంశాలపై చర్చ చేపడతారన్నదీ తేల్చలేదని, దీంతో ఇది చాయ్, బిస్కెట్ సమావేశం కాదంటూ బయటికి వచ్చేశామని మీడియాతో చెప్పారు. ఒకరోజు ప్రభుత్వం ప్రతిపాదించిన అంశంపై, మరో రోజు విపక్షం సూచించిన అంశంపై చర్చించడం సంప్రదాయమని, ఇందులో భాగంగా మంగళవారం లగచర్ల అంశంపై చర్చ చేపట్టాలని కోరినట్లు తెలిపారు.

# ఈ ఏడాదికి డిటెన్షన్ విధానం రద్దు!


### ఓయూ, జేఎన్‌టీయూ పరిధిలోని ఇంజనీరింగ్ కాలేజీలతో త్వరలో భేటీ
### సిలబస్, రీయింబర్స్‌మెంట్‌పై చర్చిస్తాం - శాసనసభలో మంత్రి దామోదర



హైదరాబాద్, డిసెంబరు 16 : ఉస్మానియా, జేఎన్‌టీయూ పరిధిలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో అమలవుతున్న డిటెన్షన్ విధానాన్ని ఈ ఏడాది (2024-25) అమ లు చేయబోమని మంత్రి దామోదర రాజనర్సింహ ప్రకటించారు. రాష్ట్రంలో 40-50 ఏళ్ల నుంచి డిటెన్షన్ విధానం అమల్లో ఉందని గుర్తుచేశారు. అయితే రెండు వర్సిటీల్లో డిటెన్షన్ అమలుకు వేర్వేరు విధానాలు ఉండడంతో పాటు సిలబస్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అంశాలపై చర్చించడానికి వీలుగా త్వరలోనే కాలేజీ యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. శాసనసభ ప్రశ్నోత్తరాల్లో భాగంగా ఉస్మానియా వర్సిటీ పరిధిలో బీఈ విద్యార్థులకు డిటెన్షన్ విధానం అమలుపై మజ్లిస్ నేత అక్బరుద్దీన్ ఒవైసీ అడిగిన ప్రశ్నకు.. రాజనర్సింహ ఈ మేరకు జవాబు ఇచ్చారు. కరోనా కారణంగా 2020-21, 2022-23 విద్యాసంవత్సరంలో డిటెన్షన్ విధానం నుంచి మినహాయింపు ఇచ్చామని, 2023-24 నుంచి మళ్లీ అమల్లోకి వచ్చిందని మంత్రి చెప్పారు. అక్బరుద్దీన్ మాట్లాడుతూ.. జేఎన్‌టీయూలో పేపర్లలో కనీసం 25 శాతం ఉత్తీర్ణులైన, క్రెడిట్ స్కోర్ 25 ఉంటే ప్రమోట్/పాస్ చేస్తున్నారని, అదే ఓయూ పరిధిలో క్రెడిట్ స్కోర్ 50గా నిబంధన విధించారని చెప్పారు. రెండు వర్సిటీల పరిధిలో వేర్వేరుగా డిటెన్షన్ విధానం ఉండడంతో ఓయూ పరిధిలో ఇంజనీరింగ్ విద్యార్థులు డ్రాపౌట్లుగా మిగులుతున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని వర్సిటీల్లో డిటెన్షన్‌తోపాటు సిలబస్‌ను ఏకరూపంగా అమలు చేయాలన్నారు.

# త్వరలో పెను ముప్పు

## దేశంలో మురుగునీటిపై సంచలన నివేదిక..



హైదరాబాద్ : దేశంలో వ్యర్థ జలాల గురించి థింక్ ట్యాంక్ సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ నివేదిక కీలక విషయాలను ప్రకటించింది. దీని ప్రకారం దేశంలో వ్యర్థ జలాలన్నింటినీ శుద్ధి చేసి తిరిగి వాడితే దేశ పౌరుల నీటి సమస్యను తగ్గించవచ్చని సోమవారం విడుదల చేసిన నివేదికలో తెలిపింది. అంతేకాదు దేశంలో ఉత్పత్తి అయ్యే పౌర వ్యర్థ జలాల్లో 28 శాతం మాత్రమే శుద్ధి చేయబడుతున్నాయని రిపోర్ట్ చెప్పింది. మిగిలినవి నేరుగా కాలువలు, సరస్సులు, భూమిలోకి ప్రవహిస్తాయని వెల్లడించింది.

**మెట్రో నగరాల్లో...** దేశంలో వేగవంతమైన పట్టణీకరణ, జనాభా విస్తరణ, వాతావరణ మార్పుల కారణంగా నీటి కొరత సవాళ్లను ఎదుర్కొంటుందని సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ డైరెక్టర్ జనరల్ సునీతా నారాయణ్ అన్నారు. ఈ ఆందోళనలను పరిష్కరించి, స్థిరత్వాన్ని ప్రోత్సహించడానికి మురుగునీటి పద్ధతులు ఒక ముఖ్యమైన భాగంగా ఉంటాయన్నారు నారాయణ్. మరోవైపు మెట్రో నగరాల్లో తాము వినియోగించే నీటిలో కనీసం 20 శాతం నీటిని రీక్లెయిమ్ చేసి వినియోగించుకోవాలని జలశక్తి మంత్రిత్వ శాఖ ఆదేశించింది.మంచినీటి కోసం నిరంతరం పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఉపయోగించుకోవాలని సూచించింది.

**నీటి కొరత...** శుద్ధి చేసిన నీటిని దాని ఇతర వనరులను ఉపయోగించకుండా పారవేయడం ద్వారా మరికొంత మందికి ఆ నీరు కొరతగా మారుతుందని నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా డైరెక్టర్ జనరల్ రాజీవ్ కుమార్ అన్నారు. కాబట్టి నీటిని వినియోగించే విషయంలో జాగ్రత్త అవసరమని మరోసారి గుర్తు చేశారు. ఇతర దేశాల్లో నీటి వినియోగాన్ని మీటర్ల ద్వారా లెక్కిస్తున్నట్లు గుర్తు చేశారు. దీంతోపాటు వర్షపు నీటిని స్టోరేజ్ చేసుకునే సౌకర్యం ఉంటే వినియోగించుకోవాలన్నారు. ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకుని వినియోగించుకుంటే ఎక్కువకాలం వస్తుందని తెలిపారు. ఈ నీటి సమస్య దేశంలోని పలు ప్రాంతాల్లో అధికంగా ఉండగా, మరికొన్ని ప్రాంతాల్లో మాత్రం తక్కువగా ఉంది. అయితే ఈ నివేదిక వెలుగులోకి వచ్చిన తర్వాత అనేక మంది మళ్లీ నీటి కొరత వస్తుందా అని కామెంట్లు చేస్తున్నారు. ఇంకొంత మంది మాత్రం ఈ విషయాన్ని ఎక్కువగా ప్రచారం చేయాలని కోరుతున్నారు. లేదంటే అనేక మంది విచ్చలవిడిగా నీటి వినియోగం చేసి, మరింత నీటి తీవ్రతకు కారణమయ్యేలా చేస్తారని అంటున్నారు. లేదంటే త్వరలో నీటికి మరింత డిమాండ్ పెరుగుతుందని చెబుతున్నారు.

## కాంగ్రెస్ ఏడాది పాలనపై ప్రజల్లో
# ఎలాంటి వ్యతిరేకతా లేదు

మొదటి పేజీ తరువాయి...

మూడు నెలల నుంచి రియల్ ఎస్టేట్ వ్యాపారమూ పెరిగిందని తెలిపారు. హైడ్రా విషయంలోనూ మొదట్లో తప్పుడు ప్రచారం జరిగినా ఇప్పుడు ప్రజలు వాస్తవాలు తెలుసుకున్నారని, హైడ్రా పట్ల వారిలో భయం తొలగిపోయిందని చెప్పారు. డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కపై ప్రివిలైజ్ మోషన్ పెట్టాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్‌ను కోరడం అర్థరహితమన్నారు. తెలంగాణ అప్పులు రూ. 3.89 లక్షల కోట్లని ఆర్బీఐ నివేదిక స్పష్టం చేస్తుందంటూ మాట్లాడుతున్న కేటీఆర్.. కార్పొరేషన్ రుణాలతో కలిపి ఎంత మేరకు అప్పు అయిందీ బయటపెట్టాలని, కార్పొరేషన్ల పేరుతో చేసిన అప్పులూ ప్రభుత్వ ఖాతాలోకే వస్తాయన్న సంగతి ఆయన తెలుసుకోవాలని సూచించారు. కార్పొరేషన్ రుణాలతో కలుపుకుని తెలంగాణ అప్పులు రూ.7.20 లక్షల కోట్లని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి వస్తే బాగుంటుందని, అసెంబ్లీలో ఆయనతో కూర్చుని మాట్లాడాలన్న కోరిక వ్యక్తిగతంగా తనకు ఉందని తెలిపారు. కాంగ్రెస్ ఏడాది పాలనపై ప్రజల్లో ఎలాంటి వ్యతిరేకతా లేదని, వైఎస్ఆర్ హయాంలోనూ ఇలానే ప్రచారం జరిగిందని, ఆ తర్వాత రెండు, మూడేళ్లలో వర్షాలు పడి అన్నీ సర్దుకున్నాయని పేర్కొన్నారు. అదానీ విషయంలో జాతీయ స్థాయిలో కాంగ్రెస్ అనుసరిస్తున్న విధానమే ఇక్కడా అమలవుతుందని చెప్పారు.

**మీడియా పాసుల్లో తెలంగాణ తల్లి బొమ్మ**

అసెంబ్లీ సమావేశాలను కవర్ చేసే జర్నలిస్టులకు ప్రభుత్వం అందించే కొత్త గుర్తింపు కార్డుల్లో 'తెలంగాణ తల్లి' బొమ్మను పొందుపరచాలని అసెంబ్లీ డిప్యూటీ కార్యదర్శిని మంత్రి పొంగులేటి ఆదేశించారు. కొత్తగా అందించబోయే కార్డుల రంగును కూడా మార్చాలన్నారు. అసెంబ్లీలో మీడియాకు సౌకర్యాలు సరిగా లేవని, భోజనంలో నాణ్యత లోపిస్తుందంటూ మీడియా ప్రతినిధులు ఆయన దృష్టికి తెచ్చారు. లాబీలో డ్యూటీ చేసే జర్నలిస్టులు కూడా బయట మీడియా పాయింట్ దగ్గరకు వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. వెంటనే అసెంబ్లీ డిప్యూటీ సెక్రటరీని పిలిపించిన ఆయన.. తానే మీడియా ప్రతినిధులతో కలిసి భోజనం చేస్తానని, నాణ్యత లేకుంటే చర్యలు తీసుకుంటామన్నారు.

# రాష్ట్రంలో అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలు పెరుగుతాయి

మొదటి పేజీ తరువాయి...

అలాంటిది 30 మంది ఎమ్మెల్యేలున్నా.. కేసీఆర్ ఎందుకు రావడం లేదంటూ నిలదీశారు.

ప్రతిపక్ష హోదా లేకపోయినా.. పార్లమెంటుకు తమ జాతీయ నాయకులు ఖర్గే వెళుతున్నారంటూ గుర్తుచేశారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రతిపక్ష నేత పాత్ర పోషించాలని, ఆయన ఏ విషయం గురించి ప్రశ్నించినా సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని.. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్‌లాంటి నేతలు కూడా ఒకానొక సమయంలో ఓటమిని చవి చూశారన్నారు. ఇక ప్రజల్లో పరపతి లేని కేటీఆర్, హరీశ్ గురించి మాట్లాడొద్దని సీఎంకు చెప్పానని తెలిపారు. అందుకే పాలమూరు, నల్గొండ జిల్లాల్లో నిర్వహించిన సభల్లో వారి పేరు ఎత్తలేదన్నారు. పబ్లిక్‌లో వాళ్లిద్దరూ పెద్ద జోకర్లుగా మారారని ఎద్దేవా చేశారు. ఇక సర్పంచ్‌ల పెండింగ్ బిల్లుల విషయంలో బీఆర్ఎస్ సభ్యులు చెప్పిన గణాంకాలు తప్పని అన్నారు. శాసనసభ నిర్వహణపై బీఆర్ఎస్ వాళ్లకు మాట్లాడే హక్కు లేదని, గత పదేళ్లలో ఎన్ని రోజులు అసెంబ్లీని నిర్వహించారనే వివరాలు అసెంబ్లీ రికార్డుల్లో ఉంటాయని, అవి చూస్తే వాస్తవం తెలుతుందన్నారు. సీఎం, మంత్రులు ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని చెప్పారు. ఇక కాంగ్రెస్ పార్టీలో, మంత్రివర్గ విస్తరణలో పదవులు ఎవరికి వస్తాయనేదానిపై ఎవరూ అంచనా వేయలేరని చెప్పారు. ఈ విషయంలో అధిష్ఠానం, ముఖ్యమంత్రిదే తుది నిర్ణయమన్నారు. అయితే మంత్రివర్గ విస్తరణలో పాలమూరు జిల్లా నుంచి వాకిటి శ్రీహరికి కచ్చితంగా అవకాశం ఉంటుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో చావు నోట్లో తలపెట్టి వచ్చానని కేసీఆర్ అంటున్నారని.. కానీ వాస్తవంగా తెలంగాణ కోసం చావు నోట్లోకి వెళ్లొచ్చింది తానేనని చెప్పారు. దీక్ష చేసిన సమయంలో దాదాపు 17 కిలోలకు పైగా బరువు తగ్గి, నీరసించానని వివరించారు. కేసీఆర్‌లా తాను దొంగ దీక్ష చేయలేదన్నారు. ఇక ఉద్యమంలో ఒకాయనకు అగ్గిపెట్టె దొరకలేదంటూ హరీశ్‌రావును ఉద్దేశించి ఎద్దేవా చేశారు.

# సభ హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చాం

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామావు



హైదరాబాద్: శాసనసభను తప్పుదోవ పట్టిస్తున్నారని తాము సభ హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామావు తెలిపారు. సోమవారం ఆయన అసెంబ్లీ లాబీ వద్ద మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడారు. గతంలో సీఎం కిరణ్ కుమార్ రెడ్డిపై ఉల్లంఘన నోటీసు ఇస్తే చర్చకు వచ్చిందన్నారు. ప్రొటోకాల్ సమస్యలను స్పీకర్‌కు వివరించామని, లగచర్లపై చర్చకు తాము సభాపతిని అడిగామని.. బీఏసీలో కూడా ఈ అంశాన్ని లెవనెత్తుతామని చెప్పారు. ఆర్బీఐ నివేదిక ప్రకారం రూ. 3.89 లక్షల కోట్లు అని స్పష్టత ఇచ్చిందని.. గతంలో సీఎంపై తాము ఉల్లంఘనా నోటీసు ఇచ్చామని కేటీఆర్ తెలిపారు. గతంలో నాదెండ్ల మనోహర్ ఉల్లంఘన నోటీసు అడ్మిట్ చేశారన్నారు. ఈ ప్రభుత్వం ఆర్థిక విషయాల్లో ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని, ప్రజలకు స్పష్టత ఇవ్వాలని తాము కోరుతున్నామని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాగా కేటీఆర్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కామెంట్స్ చేశారు. "ప్చ్.. కష్టం రేవంత్ రెడ్డి.. కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేయడం నీ తరం కాదు..ఆయన నిర్మించిన ఇళ్ళకు సున్నాలు వేసి.. ఇందిరమ్మ ఇళ్లని ప్రజల కళ్లకు గంతలు కట్టలేవు.. గోసపడ్డ ప్రతి గుండెకు తెలుసు.. ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు ఆయన పడ్డ తపన ప్రతి పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు.. కేసీఆర్ కల.. ఎన్నాళ్లున్నా ఆ నిర్మాణాలకు మీరు కేవలం పెయింటర్లు మాత్రమే. ఎప్పటికీ మీరంతా సున్నాల వేసే సన్నాసి బ్యాచ్ మాత్రమే.." అంటూ కేటీఆర్ పేర్కొన్నారు.

**నువ్వు జైలు జీవితం అనుభవించావని అందర్నీ జైలుకు పంపుతావా..** కాగా 'బ్యాగు నిండా నోట్ల కట్టలతో పట్టుబడి జైలు జీవితం అనుభవించిన నీలాగే.. అందర్నీ జైలుకు పంపాలని అనుకుంటున్నావా రేవంత్ రెడ్డీ' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. తమ సంస్థ కార్యకలాపాల గురించి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన పథకం ప్రభావాన్ని చెప్పినందుకు ఎల్ అండ్ టీ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ను జైలుకు పంపిస్తాననడం సీఎం స్థాయి వ్యక్తికి తగదని విమర్శించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టిన సంస్థల అధిపతులను జైలుకు పంపుతానని రేవంత్ రెడ్డి బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఇది సరైంది కాదని కేటీఆర్ ఆదివారం 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఈ విషయంలో సీఎం చేసిన వ్యాఖ్యలు దిగజారుతున్న ఆయన మానసిక స్థితిని తెలియజేస్తున్నాయని వ్యాఖ్యానించారు. 'ఇలాంటి నిర్లక్ష్య వ్యాఖ్యలతో పరిశ్రమలకు ఏ సందేశం పంపుతున్నారు? ఇదేనా రాహుల్ గాంధీ దేశంలో పెట్టుబడులను ఆకర్షించడానికి తమ పార్టీ ముఖ్యమంత్రులకు నేర్పించిన గొప్ప వ్యూహం?' అని నిలదీశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో పురోగమించిన తెలంగాణ... అనుభవరాహిత్యం, అసమర్థత, అవినీతి కలగలసిన రేవంత్ రెడ్డి పాలనలో అన్ని రంగాల్లో తిరోగమిస్తోందని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి రవాణా శాఖ ఆదాయం ఒక ముఖ్యమైన సూచీ అని, ప్రజల ఆర్థిక పరిస్థితులు బాగుంటే బైకులు, కార్లే కాకుండా.. ఇతర భారీ వాహనాల అమ్మకాలు, రిజిస్ట్రేషన్లు వృద్ధిని చూపిస్తాయన్నారు. కానీ రాష్ట్రంలో రిజిస్ట్రేషన్లు తగ్గి, ఆదాయం తిరోగమనంలో ఉందన్నారు. పొరుగున ఉన్న అయిదు రాష్ట్రాల్లో ఈ ఏడాది రవాణా శాఖ ఆదాయంలో 8 శాతం నుంచి 32 శాతం వృద్ధి నమోదైతే... తెలంగాణలో గత ఏడాది కంటే తక్కువగా ఉండడం విఫల ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతోందన్నారు.

# కేటీఆర్ మెడకు ఫార్ములా ఈ ఉచ్చు

మొదటి పేజీ తరువాయి...


దాంతో, ఫార్ములా వన్ ఈ-కార్ రేసుకు సంబంధించి కేటీఆర్‌పై కేసు నమోదుకు అనుమతిస్తూ గవర్నర్ పంపిన పత్రాలను సోమవారం రాత్రే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పంపాలని నిర్ణయించారు. అనంతరం అక్కడి నుంచి ఏసీబీకి పంపనున్నారు. ఆ తర్వాత చట్ట ప్రకారం ఏసీబీ దర్యాప్తు కొనసాగుతుందని మంత్రులకు సీఎం వివరించినట్లు సమాచారం. కాగా, ఏసీబీ దర్యాప్తులో భాగంగా తొలుత ఒకటి రెండు రోజుల్లో కేటీఆర్‌కు నోటీసులివ్వనున్నారు. ఆ తర్వాత ఆయనను అరెస్టు చేసే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ-కారు రేసు పేరిట రెండు మూడు విడతలుగా దేశం నుంచి విదేశాలకు పెద్ద మొత్తంలో డబ్బులు వెళ్లాయని, అక్కడి నుంచి తిరిగి ఎక్కడికి వెళ్లాయో ఏసీబీ విచారణలో తేలుతుందని మంత్రిమండలి అభిప్రాయపడింది. అలా విదేశాలకు వెళ్లిన డబ్బులకు సంబంధించి ఆర్బీఐ అనుమతి ఉందా లేదా అనే అంశం కూడా విచారణలో తేలుతుందని క్యాబినెట్‌లో చర్చ జరిగింది.

**50 కోట్లా!? 700 కోట్లా!? అనేది ఏసీబీ తేలుస్తుంది: మంత్రి పొంగులేటి**

ఈ-కార్ రేసు విషయంలో చట్టప్రకారం ముందుకు వెళ్లాలని మంత్రిమండలి నిర్ణయించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దీనికి సంబంధించిన పెట్టుబడుల లెక్కలను కూడా ఏసీబీ తేలుస్తుందని, అవి రూ.50 కోట్లా లేక రూ.700 కోట్లా అనేది ఏసీబీ విచారణలో తేలుతుందని వ్యాఖ్యానించారు. మంత్రిమండలి సమావేశం తర్వాత ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఈ-కార్ ఫార్ములా రేసు పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం దోపిడీకి పాల్పడిందని ఆరోపించారు. ఈ విషయంలో కేటీఆర్ అరెస్టు అవుతారో లేదో తనకు తెలియదని, చట్టం తన పని తాను చేస్తుందని వ్యాఖ్యానించారు. తన వ్యాఖ్యలు తుస్సు బాంబో.. ఏ బాంబో త్వరలోనే తేలుతుందన్నారు. అరెస్టు భయంతో కేటీఆర్ రాత్రికి రాత్రే ఢిల్లీకి ఎందుకు పరుగులు పెట్టారో, అక్కడ ఎవర్ని కలిశారో చెప్పాలని ప్రశ్నించారు. అరెస్టు భయంతోనే ఇంటి దగ్గర కాపలా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్‌ను అరెస్టు చేస్తే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని మాట్లాడటం బీఆర్ఎస్ నేతల అహంకారానికి నిదర్శనమన్నారు. తాము ఎవరిపైనా కక్షపూరితంగా వ్యవహరించడం లేదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరుపుతున్నామని చెప్పారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం కలగా మిగులుతుందన్నారు.

శాసన సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరు గుండాలను తలపించిందని, మాట్లాడేందుకు అంశాలు లేకనే ప్ల కార్డులను పట్టి నినాదాలతో పదే పదే ఆటంకం కలిగించారని మండిపడ్డారు.

# చైనా పర్యటనకు అజిత్ ధోబాల్



న్యూఢిల్లీ: భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ ప్రత్యేక ప్రతినిధుల చర్యల్లో పాల్గొనేందుకు త్వరలో చైనా వెళ్లనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. కీలక దౌత్య సంబంధిత విషయాలపై ఈ సమావేశంలో చర్చ జరగనుంది. సరిహద్దు ఘర్షణల నివారణ, పెట్రోలింగ్, బఫర్ జోన్‌లకు సంబంధించిన అంశాలపై దృష్టి సారించనున్నట్టు సమాచారం. ఇండో-చైనా సరిహద్దుల్లోని వాస్తవ నియంత్ర రేఖ వెంబడి గస్తీ ఏర్పాట్లకు సంబంధించి గత అక్టోబర్‌లో న్యూఢిల్లీ-బీజింగ్ మధ్య ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత చైనాలో ధోబాల్ పర్యటించనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. గాల్వాన్ లోయ ప్రతిష్ఠంభన తర్వాత ఇటీవల సరిహద్దు నుంచి భారత్, చైనాలు వెనక్కి తగ్గాయి. ఈ పరిణామానంతరం భారత్-చైనా సంబంధాలపై పార్లమెంటు ఉభయసభల్లో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మాట్లాడుతూ, చైనా చర్యల వల్ల 2020 నుంచి సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, ప్రశాంతతకు భంగం వాటిల్లిందని, అప్పట్నించి ఇరుదేశాల సంబంధాలు దెబ్బతిన్నాయని అన్నారు. అయితే ఇటీవల నిరంతర దౌత్య చర్చల కారణంగా ఇరుదేశాల మధ్య సంబంధాల్లో పురోగతి కనిపించిందని చెప్పారు. న్యాయమైన, సహేతుక, పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారానికి చైనాతో చర్చలకు భారత్ కట్టుబడి ఉందన్నారు. జాతీయ భద్రతా ప్రయోజనాలకు భారత్ తొలి ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. కేంద్ర రక్షణ మంత్రి మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సైతం గత నవంబర్‌లో చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్ జున్‌ను లావోస్‌లో కలుసుకున్నారు.



గళం మీది కలం మాది

మీ ప్రాంతంలో ఏ సమస్యనైనా పరిష్కరించడానికి 'ప్రజాకలం' మీకు తోడుగా ఉంటుంది. మీ సమస్యల వివరాలను, ఫోటోలను మాకు వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

జగిత్యాల: 94403 52123
పెద్దపల్లి :9849007793,9121348522
మెట్‌పల్లి : 95535 39999
రుద్రంగి : 86888 05981
బుగ్గారం : 99897 94948
గోదావరిఖని : 99899 35750
సిరిసిల్ల : 9014368563

◆ కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి ◆





# ప్రజాకలం

◆ ఉమ్మడి కరీంనగర్ ◆

మంగళవారం, డిసెంబర్ 17, 2024



## ఘనంగా విజయ్ దివాస్




రుద్రంగి, డిసెంబర్ 16, (ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి స్కూల్ యాజమాన్యం ఆద్వర్యంలో సోమవారం ఘనంగా విజయ్ దివాస్ ఘనంగా జరిపారు. ఈ సందర్భముగా విద్యార్థులు పిరమిడ్ ఆకారంలో ఉండి ఆ నాటి సైనికుల శక్తి సామర్థ్యాలకు అభివాదములు తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ హరినాథ్ రాజ్ మాట్లాడుతూ.. 1971 డిసెంబర్ 16న పాకిస్తాన్ సైన్యాన్ని మన భారత సైనికులు చిత్తుగా ఓడించి దాదాపు 93 వేల పాకిస్తాన్ సైనికుల లొంగుబాటులో విజయం సాదించిన రోజు కనుక ప్రతి సంవత్సరం డిసెంబర్ 16న విజయ్ దివాస్ జరుపుకుంటున్నమని తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థి దేశం పట్ల ప్రేమ, అభిమానం, గౌరవం పేంపొందించుకోవాలని సూచించారు. అవకాశం వస్తే దేశం సేవలో ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.


## మల్లన్న స్వామిని దర్శించుకున్న ఏఎంసీ చైర్మన్

### సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు



మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 16 (ప్రజా కలం) వెంకట్రావుపేట గ్రామంలో శ్రీ కొమురవెల్లి మల్లన్న స్వామి వారిని సోమవారం మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారిని సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో దానవేణి శ్రీను,గోపునవేణి రమేష్,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,నియోజకవర్గం ఎన్ ఎస్ యూ ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ అమ్ముల పవన్,ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్,బైండ్ల శ్రీకాంత్, ముద్దం ప్రశాంత్,సమీర్ సర్కార్ తదితరులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




ఇబ్రహీంపట్నం డిసెంబర్ 16 (ప్రజా కలం ప్రతినిధి ) మండలం లోని వర్షకొండ గ్రామంలో మంగళవారం లయన్స్ క్లబ్ అఫ్ ఇబ్రహీంపట్నం ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం ను నిర్వహించనున్నట్లు ఇబ్రహింపట్నం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుడ ఎలిసె శాంత భుషన్ సోమవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతి కార్యలయ అవరణం లో ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నం 1గంట వరకు క్యాంపు ఏర్పాటు జరుగుతున్నదని గ్రామస్తులు, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవలని, క్యాంపు అనతరం కరీంనగర్ లోని రెకుర్తి లో ఉచితం గా కంటీ అపరేషన్ చేయించుకునే వారు అదార్ కార్డు,రెషన్ కార్డు వెంట తెచ్చుకోవలని లయన్స్ క్లబ్ చైర్మన్ భుషన్ పేర్కోన్నారు. లయన్స్ క్లబ్ సభ్యులు శిబిరం లో పాల్గొని విజయవతం చెయ్యలని కోరారు. ఈకార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ భోనగిరి భూమేష్ , ట్రెజరరి మార బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు..

ఇబ్రహీంపట్నం డిసెంబర్ 16 (ప్రజా కలం ప్రతినిధి )

మండల కేంద్రంలో(పెద్దపూర్ మల్లన్న)ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న జనసమితి పార్టీ రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి,అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించగా ఆలయ నిర్వాహకులు కంతి మోహన్ రెడ్డి ని శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా పార్టీ కార్యదర్శి చింతకుంట శంకర్,కళాల ప్రవీణ్,చిన్న రాజన్న, వేణు గోపాల్ యాదవ్,భీమయ్య,రమేష్,దినేష్,మల్లయ్య,మహేందర్,పవన్ పాల్గొన్నారు.



## ప్రమాదాలకు నిలయాలు..

# రోడ్డు పక్కన బావులు..

### రక్షణ గోడ సైతం లేని వైనం - వాహనదారులకు పొంచి ఉన్న ప్రమాదం

గొల్లపెల్లి డిసెంబర్ 16 ప్రజా కలం ప్రతినిధి మండలంలోని వెల్గటూర్ నుండి గొల్లపెల్లి వరకు వెల్లె ప్రధాన రొడ్డుతో పాటు పలు గ్రామాలకు వెళ్ళే మార్గాలలో రోడ్డు పక్కన బావులతో ప్రమాదం పొంచి ఉందని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రధాన రోడ్డు పక్కన వ్యవసాయ బావులు ఉ ఒడటం పరిసరాల్లో చెట్లు ఏపుగా పెరిగి బావులు కనపడకుండా చేస్తున్నాయి చెట్ల పొదల మధ్య ఉన్న బావుల వద్ద రక్షణ గోడలు కానీ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు నిత్యం ఆర్టీసి బస్సుల ,హో పాఠశాల బస్సులతో పాటు వందలాది వాహనాలు వెళ్తుంటాయి రోడ్డు పై వాహనాదారులుహో దుసుకుపోతున్నారు అదుపు తప్పితే ప్రమాదం పొంచి ఉంది సంబంధిత అధికారులు మండలంలో రోడ్డు పక్కనఉన్నహో బావులను గుర్తించి రక్షణ గోడలు,ప్రమాద హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల వాహనదారులు కోరుతున్నారు గ్రామాల ప్రధాన రోడ్డు పక్కన ప్రమాదకర బావులను గుర్తించాలి వ్యవసాయ బావులు అయితే సంబంధిత రైతులతో మాట్లాడి రక్షణ గోడలు నిర్మించుకునేల అవగాహణ కల్పించాలి రహదారి వెంట ఆదమరిచి ప్రయాణిస్తే పెద్ద ప్రమాదమేహో జరిగే అవకాశాలు కనిస్తున్నాయి లేదంటే రక్షణ గోడలు నిర్మించాలి ప్రమాదాలు చోటు చేసుకోక ముందే సంబంధిత అధికారులు చొరవ చూపి ముందస్తు చర్యలు చేపట్టాలి.





## వేములకుర్తి లో అయ్యప్ప స్వామి పడిపూజ

### స్వామివారికి పంచామృత అభిషేకాలు - భజన సంకీర్తనలు,వేటతుల్లి ఆట ఆడిన అయ్యప్పలు





ఇబ్రహీంపట్నం డిసెంబర్ 16 (ప్రజా కలం ప్రతినిధి )

మండలంలోని వేములకుర్తి గ్రామంలో సోమవారం ఉదయం అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం ఆడంబరంగా జరిగింది. గ్రామనికీ చెందిన ద్యావరశెట్టి శివనంధం -భవనీ,ద్యావరశేట్టి మణిదిఫ్ - అఖిల ఇంట్లో అయ్యప్ప స్వామి అలయ అర్చకులు నిటురి అశోక్ శర్మ ల కరకమములచే గణపతి ,సుబ్రహ్మణ్యం కలిశ, గంట, అయ్యప్ప స్వామి అభిషేకాలు ,అయ్యప్ప స్వామి అష్టోత్తర, స్వామి వారి 18 మెట్ల పూజ కార్యక్రమం, అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అయ్యప్ప స్వామి దీక్ష పరులు భజన సంకీర్తనలు అలరించాయి. పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి ఎంతో ఇష్టమైన వేటతుల్లి ఆట ఆడారు. పూజా కార్యక్రమం అనతరం గురు సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ కున గోవర్ధన్, గురుస్వాములు మంత్రి అంజయ్య, దోమ్మటీ ప్రవిణ్,ఎలిగేటి రమేష్, బండారి మారుతి, అంకతి భరత్ కుమార్,బసెట్టీ హరిష్,చింత లవకుమార్,కట్కం శ్రీనివాస్, కోత్త శ్రీకాంత్, చకినం ప్రశాంత్,ధ్యావరశేట్టి విశ్వనాథం,కట్కం మణి చరణ్,బసెట్టీ నరేష్, బసెట్టి హన్మల్లు,బుసం సుధకర్,ధ్యవరశేట్టి అరుణ్ కుమార్,సౌడల సంజివ్,నాంపల్లి వెంకటాద్రి, ఎడిపెళ్ళి మురళి, దేశేట్టి రాజరెడ్డి,గుమ్మల నరేష్, పెంట లింబద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసి చైర్మన్ గోవర్ధన్‌కు సన్మానం

ఇబ్రహీంపట్నం డిసెంబర్ 16 (ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని వేములకుర్తి గ్రామంలో సోమవారం మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ను మొదటిసారిగా వేములకుర్తి గ్రామానికి విచ్చేయగా శాలువతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అంజయ్య, అంకతి భరత్ కుమార్, ద్యావరశెట్టి శివానందం ,చౌడాల సంజీవ్, ఆరే రమేష్, రెడ్డవైన అజయ్ కుమార్,సంఘ తిరుపతి, బాసెట్టి హరీష్, చేపూరి రాము తదితరులు పాల్గొన్నారు.



### హరిహర సుత అయ్యప్ప స్వామి దేవాలయ

## గోశాలకు పశుగ్రాసం అందజేత



ఎండపల్లి, డిసెంబర్ 16 : ( ప్రజా కలం ప్రతినిధి ) ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం లోని అంబారీపేట గ్రామానికి చెందిన రాయించు సత్య-ప్రభాకర్ దంపతులు ధర్మారం మండల కేంద్రంలోని హరిహర సుత అయ్యప్ప స్వామి దేవాలయంలోని గోశాలకు ఆదివారం పశుగ్రాసం ( ట్రాక్టర్ గడ్డి) అందజేసి తమ ఉదారత బావాన్ని చాటుకున్నారని ఆలయ వ్యవస్థాపకులు చైర్మన్ తాటిపెల్లి ఈశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా గోమాత ఆశీస్సులు ఎల్లవేళలా రాయించు ప్రభాకర్ కుటుంబ సభ్యులందరికీ కలగాలని తాటి పెల్లి ఈశ్వర్ పేర్కొన్నారు.

## ఒడిస్సా కార్మికులకు పాత బట్టల పంపిణీ



పెద్దపల్లి,డిసెంబర్ 16:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) మండలం లోని రాఘవపూర్ గ్రామం ఎల్ఎంఎన్ ఇటుక బట్టీలోని ఒడిస్సా కార్మికులకు,వారి పిల్లలకు పెద్దపల్లి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజకుమార్ పాత దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ నిత్యం మన పిల్లలకు, మన కుటుంబ సభ్యులకు వేసే బట్టలు చిన్నగా అవ్వడంతో వృదగా పక్కన పడవేయకుండా ఇటుక బట్టిలలో పని చేస్తున్న ఒడిస్సా కార్మికులు,వారి పిల్లలు అందజేయాలన్నారు. పట్టణ వాసులు తమ ఇళ్లలో పక్కన పడేసిన బట్టలను నేరుగా కార్మికులకు అందజేయాలని,లేదా అట్టి సమాచారాన్ని తెలియపరిచినా తామే స్వయంగా వచ్చి బట్టలను సేకరించి ఇటుక బట్టీలలో పనిచేస్తున్న వలస కార్మికులకు అందజేస్తామన్నారు.

## విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

### - టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు కోడం అజయ్

### - మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు



సుల్తానాబాద్,డిసెంబర్ 16:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) విద్యార్థులు లక్ష్యం నిర్దేశించుకొని పట్టుదలతో ముందుకు సాగాలని మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు,టేబుల్ టెన్నిస్ అధ్యక్షులు కోడం అజయ్ అన్నారు. స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో సోమవారం పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలను ప్రారంభించారు. జిల్లా లోని వివిధ పాఠశాల నుంచి 100 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని,లక్ష్యం దిశగా ముందుకు సాగాలని,గెలుపోటములు సమానంగా తీసుకోవాలని,రాష్ట్రస్థాయిలో విజయం సాధించి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొంది రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు మెడల్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్,ప్రిన్సిపల్ కృష్ణప్రియ, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ టేబుల్ టెన్నిస్ జిల్లా కార్యదర్శి బొల్లి సత్యనారాయణ,అసోసియేషన్ కోశాధికారి గోపికృష్ణ,సహాయ కార్యదర్శి ఇక్బాల్ తిరుపతి,పీఈటీలు ఆసియా,మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

### ప్రజావాణి ఫిర్యాదులు :17 - జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్






జగిత్యాల డిసెంబర్ 16( ప్రజా కలం జిల్లా ప్రతినిధి ):

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు,కలెక్టర్ (లోకల్ బాడి) గౌతమ్ రెడ్డి,కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 17, ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, గౌతమ్ రెడ్డి, ఆర్డీవోలు,మధు సుధను,జివాకర్ రెడ్డి,కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.






ప్రజాకలం
మంగళవారం, డిసెంబర్ 17, 2024

## మోదీ మ్యాజిక్ ఏమయింది...?

'రాసిన అక్షరం కన్నా ఉపన్యాసాలే జనాన్ని ప్రభావితం చేస్తాయని నాకు తెలుసు. మహా మహా రచయితలు సాధించలేని మార్పు ఈ భూమిపై గొప్ప వక్తలే సాధించారు' అని జర్మనీ నియంత హిట్లర్ తన ఆత్మకథ 'మెయిన్ కాంఫ్' (ఆంగ్లంలో 'మై స్ట్రగుల్') ముందుమాటలో రాశారు. కాని నేతలు ఎంత గొప్ప వక్తలైనా వారి మాటల్లో నిజాయితీ లేకపోతే, రోజుకో రకంగా మాట్లాడితే, మాట్లాడిన మాటల్లో అబద్ధాలున్నాయని తేలితే ప్రజలు ఆ మాటల్ని విశ్వసించరని ఎవరికి ఎప్పుడు ఎలా బుద్ధి చెప్పాలో వారికి బాగా తెలుసని మంగళవారం నాడు వెల్లడైన 18వ సార్వత్రిక ఎన్నికల ఫలితాలు నిరూపించాయి. భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఈ ఫలితాలను సువర్ణ ఘట్టంగా భావించవచ్చు. ఒక దశాబ్ద కాలం (2014-24)లో దేశంలో అన్ని వ్యవస్థలపై పట్టు సాధించిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ తానేమి చేసినా ప్రజలు హర్షిస్తారని, కేవలం తన ప్రచారంతోనే వారు మైమరిచిపోయి బీజేపీకి పట్టం కడతారని ఆశించినట్లు అర్థమవుతోంది. ఈ ఏడాది దేశ వ్యాప్తంగా ఆయన దాదాపు 200 ఎన్నికల సభల్లో ప్రసంగించారు. వివిధ భాషల్లో కనీసం 50 టీవీ ఛానెల్స్‌కు ఇంటర్వ్యూలు ఇచ్చారు. ఎన్నికలు లేనప్పుడు కూడా ఆయన నెలకు కనీసం 20 ప్రసంగాలు చేశారు. టీవీ ఛానెల్స్, సోషల్ మీడియా యుగం కనుక తన హావభావాలతోనూ, ధ్యానముద్రలతోనూ కూడా జనాన్ని ఆయన ప్రభావితం చేయాలనుకున్నారు. తన పేరును తానే వందలసార్లు ఉచ్చరించారు. బీజేపీకి స్టార్ క్యాంపెయినర్లు ఎంతో మంది ఉన్నప్పటికీ మోదీయే అసలైన స్టార్ క్యాంపెయినర్‌గా వ్యవహరించారు. నూతన పార్లమెంట్ భవనం ప్రారంభం నుంచి రాముడి ప్రాణప్రతిష్ఠ వరకు తానొక్కడే అన్నట్లుగా వ్యవహరించారు. పదే పదే ఒకే మాట చెబితే జనం నమ్ముతారేమోనని భావించి చార్ సౌ పార్ (400కు పైగా) సీట్లు సాధిస్తామని చెప్పుకున్నారు. కాంగ్రెస్ ఈ సారి 50 సీట్లు కూడా దాటదని చెప్పారు. తానేది చెబితే జనం అది నమ్ముతారని పరిపూర్ణంగా విశ్వసించిన మోదీ ప్రతిపక్షాలు ప్రజల వనరులను ముస్లింలకు పంచిపెడతారని చెప్పేందుకు కూడా వెనుకాడలేదు. మహాత్ముడిపై రిచర్డ్ అటెన్ బరో సినిమా తీయకముందు గాంధీ ఎవరో లోకానికి తెలియదని చెప్పేందుకు కూడా ఆయన తెగించారు! రోజురోజుకూ ఒక వ్యక్తి కేంద్రీకృత వ్యవస్థగా మారిన భారతీయ జనతా పార్టీకి మోదీ తిరుగులేని నాయకుడే కావచ్చు. ఆయన నాయకత్వానికి ఆయనే ముగ్ధుడై తనది కారణ జన్మ అని, దేవుడే తనను పంపించాడని చెప్పుకున్నారు. పూరీ జగన్నాథుడే మోదీ భక్తుడని బీజేపీ అధికార ప్రతినిధి ఒకరు వాక్రుచ్చారు. మోదీ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ నిర్మాణపరంగా ఎంతో ఎదిగిపోయిందని, దానికి ఆర్‌ఎస్‌ఎస్ వంటి సంస్థ అవసరం ఇక ఏ మాత్రం లేదని భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డాయే ప్రకటించారు. గంటకు పైగా ఇంటర్వ్యూలు చేయడం తప్ప ప్రజల మనసుల్లో ఉన్న ప్రశ్నలను లేవనెత్తాలని జర్నలిస్టుల రూపంలో వచ్చిన టీవీ ప్రతినిధులు కూడా అనుకోలేదు. ఏమైతేనేం దాదాపు 80 రోజులుగా జరిగిన ఎన్నికల ఘట్టంలో ఎన్నో నాటకీయ దృశ్యాలు, భావోద్వేగ ప్రసంగాలు, ఉత్కంఠభరితమైన సన్నివేశాలు చూసే అవకాశం కలిగింది. అంతిమంగా ఎగ్జిట్ పోల్స్ నిర్వహించిన దాదాపు డజన్ సంస్థలు ఎన్డీఏకు 350కి పైగా స్థానాలు లభిస్తాయని, మోదీ అన్నట్లుగా 400 దాటినా ఆశ్చర్యపోనక్కర్లేదని ప్రకటించడంతో ఈ దేశంలో మీడియా సంస్థల ధైర్యం ఎంత దిగజారిపోయిందో, ఎందుకు వారు భయోత్పాతానికి గురయ్యారో అర్థం అవుతుంది. కేవలం షేర్ మార్కెట్ పతనం కాకుండా ఉండేందుకే వారు అలా చేశారా అన్న అనుమానాలూ లేకపోలేదు. నిజానికి మోదీని ఢీకొనడం అంత సులభం కాదని, ఆయన ఏ విధంగానైనా తాను అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని అనుకున్నవారే ఎక్కువగా ఉన్నారు. చండీగఢ్‌లో మేయర్ ఎన్నికల్లో బ్యాలట్ పేపర్లలో మార్పులు చేయడం, సూరత్‌లో కాంగ్రెస్ అభ్యర్థి పేరును ప్రతిపాదించినవారు రిటర్నింగ్ అధికారి వద్దకు రాలేకపోవడం, ఇండోర్‌లో నామినేషన్ వేసిన కాంగ్రెస్ అభ్యర్థి చివరి నిమిషంలో నామినేషన్ ఉపసంహరించుకోవడం, ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత ఇద్దరు ముఖ్యమంత్రులు అరెస్టు కావడం వంటి ఘట్టాల తర్వాత ఇక మోదీ ఘన విజయాన్ని ఎవరు ఆపగలరులే అని చాలా మంది భావించారు. ఈడీ, సిబిఐ వంటి సంస్థలు సృష్టించిన భయోత్పాతం అంతా ఇంతా కాదు. పార్లమెంట్‌లో చర్చలు లేకుండా, ప్రతిపక్షాలు లేకుండా బిల్లులు ఆమోదించడంతో ప్రజాస్వామ్యం అపహాస్యం పాలైందనిపించింది. ఎన్నికల బాండ్లపై సుప్రీం తీర్పుతో బీజేపీ అక్రమ నిధుల వసూళ్ల గురించి జనానికి తెలిసినా పెద్దగా పట్టించుకోరేమో అనిపించింది. కాని ఆశ్చర్యకరంగా ఎన్నికల ఫలితాలను చూస్తే మోదీ మాయాజాలం చాలా మటుకు మాయమైపోయినట్లు అర్థమవుతోంది. నిజానికి ఈ ఎన్నికల్లో ప్రతిపక్షాలు అవసరమైనంత సంఘటితంగా పనిచేయలేదు. ఇండియా కూటమి ఏర్పాటైన కొద్ది రోజుల్లోనే ఆ పార్టీలో సీనియర్ నాయకుడు నితీశ్ కుమార్ ప్లేటు ఫిరాయించి మరోసారి బీజేపీతో చేతులు కలిపారు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ పశ్చిమ బెంగాల్‌లో ఇండియా కూటమి సభ్యులకు తగినన్ని సీట్లు ఇచ్చేది లేదని చెప్పేశారు. పంజాబ్‌లో కూడా కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేయాల్సి వచ్చింది. కాంగ్రెస్ ఖాతాలను స్తంభింపచేయడంతో ఆ సంస్థ ఆర్థికంగా బలహీనపడింది. మధ్యప్రదేశ్, హర్యానాలాంటి చోట్ల బలమైన కాంగ్రెస్ నేతల్ని బీజేపీ తన వైపునకు తిప్పుకుంది. పశ్చిమ బెంగాల్‌లో ప్రతిపక్ష పార్టీలను నిలువునా చీల్చారు. ఎన్నో బలహీనతలు, సమస్యలు, వనరుల లోపాల మధ్య కొట్టుమిట్టాడుతూ ప్రతిపక్షాలు ప్రచారాన్ని నిర్వహించాయి. మోదీ, ఆయన దళం చేసిన భారీ ప్రచారం ముందు ప్రతిపక్షాల ప్రచారం వెలవెలబోయినట్లు కనిపించింది. అయినప్పటికీ ఇవాళ బీజేపీ గత రెండు ఎన్నికల్లో మాదిరి మెజారిటీ సీట్లు సాధించలేకపోవడం, ఇండియా కూటమికీ, ఎన్డీఏకు మధ్య సీట్ల వ్యత్యాసం బాగా తగ్గిపోవడం మోదీ ఏకఛత్రాధిపత్యాన్ని జనం కోరుకోవడం లేదని అనుకోవడానికి ఆస్కారం కలిగిస్తుంది. ఉత్తరప్రదేశ్ లాంటి బీజేపీ కంచుకోటలో సగానికి సగం సీట్లు కోల్పోవడం, అయోధ్య భాగంగా ఉన్న ఫైజాబాద్‌లోనే బీజేపీ అభ్యర్థి ఓడిపోవడం దేనికి సంకేతం? గతంలో కూడా బాబ్రీ మసీదు కూల్చివేత తర్వాత జరిగిన నాలుగు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ పరాజయం పాలైంది. అయోధ్యలో నాడు కూడా బీజేపీ అభ్యర్థి ఓటమి పాలయ్యారు. ఇప్పుడు రామమందిర నిర్మాణం తర్వాత కూడా యూపీలో బీజేపీ ప్రాభవం తగ్గిపోవడం ఏ సంకేతాలు పంపిస్తున్నాయి? రామమందిర నిర్మాణం కల్పించిన భావోద్వేగాలు పొంగే కాని, వాపు కాదని, ఈ దేశంలో మతాన్ని రాజకీయాలతో సమ్మిళితం చేయడాన్ని రాజ్యాన్ని ప్రజలు విశ్వసించడం లేదని అనుకోవాలా? లేక ప్రధానమంత్రి నరేంద్రమోదీ మతాన్ని తన స్వంత రాజకీయాలకు ఉపయోగించుకోవడాన్ని జనం హర్షించడం లేదని భావించాలా? నిజానికి మోదీ వన్ మాన్ షోను కొందరు ఆర్‌ఎస్‌ఎస్ నేతలే హర్షించలేదు.

## ఆర్డీఓ శ్రీనివాస్ ను కలిసిన మాజీ ఎంపీపీ దేవేందర్

మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 16 (ప్రజా కలం) పట్టణంలో ఆర్డీఓ ఎన్ శ్రీనివాస్ ను సోమవారం ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేంధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించి అభినందించారు. మండలంలోని సమస్యలను ఆర్డీఓ దృష్టికి తీసుకు వెళ్లినట్టు మాజీ ఎంపీపీ దేవేంధర్ తెలిపారు.



ప్రజాకలం
◆ ఉమ్మడి కరీంనగర్ ◆
మంగళవారం, డిసెంబర్ 17, 2024
కరీంనగర్ ◆ జగిత్యాల ◆ పెద్దపల్లి



## గ్రూప్-2 పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన సీపీ

### - రెండో రోజు ప్రశాంతంగా కొనసాగిన గ్రూప్ -2 పరీక్షలు



పెద్దపల్లి,డిసెంబర్ 16:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

జిల్లా వ్యాప్తంగా గ్రూప్-2 పరీక్షలు మొదటి రోజు ఎలాంటి అవాంఛనియా సంఘటనలు లేకుండా జరిగాయని, అదేవిదంగా రెండవ రోజు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో 66 పరీక్ష కేంద్రాల నందు కొనసాగుతున్నట్లు రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల,పలు గ్రూప్-2 పరీక్ష కేంద్రాలను సోమవారం సీపీ పరిశీలించారు. అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పరీక్షా కేంద్రాల లోపల పరిసర ప్రాంతాల నందు క్షుణ్ణంగా పరిశీలించాలని,అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సందర్బంగా సీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులను ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు,సెల్ ఫోన్ లను లోపలికి తీసుకుపోకుండా క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి పంపించడం జరిగిందని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ సిబ్బందితో బందోబస్తు చేపట్టామన్నారు.పరీక్షా కేంద్రల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందని తెలిపారు. కమీషనరేట్ పరిధిలో 411మంది పోలీస్ సిబ్బంది,ఇన్స్పెక్టర్,పై ర్యాంక్ అధికారులు కూడా క్షేత్ర స్థాయిలో పరీక్ష కేంద్రాలను సందర్శించి పటిష్టమైన బందోబస్త్ పర్యవేక్షణ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇతర పోలీస్ అధికారులు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద,రూట్స్ లలో,పరీక్ష ముందు ప్రశ్న పత్రాలు తీసుకుపోవడం,అనంతరం జవాబు పత్రాలు స్ట్రాంగ్ రూమ్ లకు తరలింపుకు అర్మడ్ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ చేతన,పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ,ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు,పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్,ఎస్ఐ లక్ష్మణ్,తదితరులు,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## టీడీపీ కార్యకర్తల సంక్షేమమే ధ్యేయం

### - టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతి

### - 100తో రూ.5 లక్షల భీమా..టీడీపీ సభ్యత్వ నమోదు





పెద్దపల్లి,డిసెంబర్ 16:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

టీడీపీ కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించడం జరుగుతుందని,వివిధ రాజకీయ పార్టీల్లో చేరిన గత టీడీపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు తిరిగి తెలుగుదేశం పార్టీలో చేరాలని టీడీపీ పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు, పార్లమెంట్ అడాక్ కమిటీ సభ్యుడు అక్కపాక తిరుపతి పిలుపునిచ్చారు.జిల్లా కేంద్రంలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ నూతన సభ్యత్వాలు నమోదు చేశారు.ఈ సందర్బంగా అక్కపాక తిరుపతి మాట్లాడుతూ కార్యకర్తల సంక్షేమమే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడి లక్ష్యమన్నారు.అందుకు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు.వంద రూపాయలు చెల్లించిన సభ్యత్వం తీసుకోవాలన్నారు.సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి కార్యకర్తకు రూ.5 లక్షల ప్రమాదభీమా వర్తిసుందన్నారు.సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి చనిపోయిన రోజే అంత్యక్రియలకు రూ.10వేలు అందజేయ డంతో పాటు కార్యకర్తల కుటుంబాలకు విద్య,వైద్యం,ఉపాధి కోసం పార్టీ సాయం అందించనుందని పేర్కొన్నారు.ఇప్పుడు ఎవర్ని చూసినా వారి రాజకీయ జీవితం టీడీపీతోనే ప్రారంభమైందని గుర్తు చేశారు.వివిధ రాజకీయ పార్టీల్లో కొనసాగుతున్న గత టీడీపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు పార్టీలో చేరి నూతన సభ్యత్వాన్ని పొందాలని కోరారు.

## డిసెంబర్ 25 లోపు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలి

### - ఇందిరమ్మ ఇండ్ల సర్వే,గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్




పెద్దపల్లి,డిసెంబర్16:(ప్రజాకలం ప్రతినిధి)ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా జిల్లాలో ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుల సర్వే డిసెంబర్ 25 లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే,గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,గ్రామీణ ప్రాంతాలలో నర్సరీ లలో బ్యాగ్ ఫీలింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.గ్రామాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని,ప్రతి రోజు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ జరగాలని,రోడ్ల పై చెత్త ప్లాస్టిక్ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని,కంపోస్ట్ షెడ్ ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని,గ్రామం నుంచి వచ్చే తడి చెత్తతో వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.ప్రజా పాలన ద్వారా ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చిన దరఖాస్తులను ఇందిరమ్మ ఇండ్ల యాప్ ఉపయోగిస్తూ సర్వే చేయాలని,సకాలంలో సర్వే పూర్తి చేసేందుకు అవసరమైన వేర లాగిన్లు సిద్ధం చేసుకోవాలని,ప్రతి దరఖాస్తు ద్వారానే ఇంటికి వెళ్లి ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని,ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ డిసెంబర్ 25 లోగా పూర్తి చేసే విధంగా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య,జడ్పి సీఈఓ నరేందర్,మున్సిపల్ కమిషనర్లు,ఎంపీడీవోలు,ఎంపీఓలు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవల్ స్పోర్ట్స్

బుగ్గారం ప్రజాకలం ప్రతినిధి డిసెంబర్ 16: బుగ్గారం మండల కేంద్రం లో ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సోమవారం రోజున నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర్ రెడ్డి ,చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్ట్ డిస్టిక్ కోఆర్డినేటర్ భూమేష్ , యువజన నాయకులు సుంకం ప్రశాంత్ విచ్చేసి క్రీడలను ప్రారంభించారు, క్రీడా పోటీల్లో అనంతరము ముఖ్య అతిథులు విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు, పోటీల్లో వాలీబాల్ ప్రధమ బహుమతి బుగ్గారం, ద్వితీయ బహుమతి చిల్వకోడూర్ గెలుచుకుంది, కబడ్డీ ప్రథమ బహుమతి గుంజపడుగు, ద్వితీయ బహుమతి,లోత్తునూర్ గెలుచుకుంది, పరుగు పందెం లో వినయ్, అభినయ్,సాయి వర్ధన్, విజేతలుగా నిలిచారు, గెలుపొందిన బుగ్గారం మరియు గుంజడుగు జట్టుల కు స్పోర్ట్స్ కిట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో వాలంటరీ మారం గణేష్, పిఈటి రవితేజ,హరీష్ తోపాటుతదితరులు పాల్గొన్నారు.



### నిక్షయ్ శిబిరాన్ని సందర్శించిన

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



పెద్దపల్లి,డిసెంబర్ 16:(ప్రజాకలం ప్రతినిధి)బసంత నగర్ లోని వడ్డెర కాలనీలో నిర్వహిస్తున్న నిక్షయ్ శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి,డా.అన్న ప్రసన్న కుమారి సోమవారం ఆకస్మికంగా సందర్శించారు.క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం లో భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి గ్రస్తుల ను గుర్తించుటకు తెమడ పరీక్షలను సేకరించుట,ఎక్స్ రే పరీక్షలు అవసరమైన వారిని పరీక్షకు తరలించుట పై సమీక్షించారు.ఈ కార్యక్రమంలో గతంలో క్షయ వ్యాధి సోకి తగ్గిన వారు,క్షయ వ్యాధి సోకిన వారి కుటుంబ సభ్యులు,పోషకాహార లోపం ఉన్నవారు,మధుమేహం,హెచ్ఐవి సోకిన వారు,60 స,,వయస్సుపైపడిన వారందరికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించు కోవాలని సూచించారు.నిర్వహించిన శిబిరంలో 37,తెమడ పరీక్షలు,అప్పన్నపేట లో 19,తెమడ పరీక్షలు సేకరించారు.వీటిని క్షయ వ్యాధి నిర్ధారణ కొరకు టి- హబ్ డయాగ్నోసిస్ కేంద్రానికి తరలించినట్లు తెలిపారు.అప్పన్నపేట లోజరిగిన నిక్షయ్ శిబిరన్ని టి.బి ప్రోగ్రాం అధికారి డాక్టర్ కే.వి.సుధాకర్ రెడ్డి పర్యవేక్షించారు.

## గ్రామాల అభివృద్ధికి ముఖ్యమంత్రి పెద్దపీట

### - మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

### - గ్రామ పంచాయితీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాల అందజేత

కాల్వ శ్రీరాంపూర్,డిసెంబర్ 16:(ప్రజాకలం ప్రతినిధి) గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపీట వేస్తున్నాడని మాజీ ఎంపీపీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపగొని సారయ్య గౌడ్ అన్నారు.అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలు మండలంలోని



ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఉండాలనే సదుద్దేశంతో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామ్మోహన్ చారి,సూపరిండెంట్ జి.శ్రీధర్ లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలను మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో సారయ్య గౌడ్ తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రామిరెడ్డి తిరుపతిరెడ్డి,వైస్ చైర్మన్ సబ్బని రాయమల్లు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజనవేన సదయ్య,మాజీ సర్పంచ్ మాదాసు సతీష్,మాజీ ఎంపిటిసి బంగారు లావణ్య- రమేష్,కాంగ్రెస్ గ్రామ యూత్ అధ్యక్షుడు రాణవేన క్రాంతి,సునీల్ రావు,మోటం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం వితరణ



కాల్వ శ్రీరాంపూర్,డిసెంబర్ 16:(ప్రజాకలం ప్రతినిధి) మండల కేంద్రంలోని అనుముల లక్ష్మీ ఇటీవల మృతి చెందగా మృతురాలి కుటుంబాన్ని యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు సొన్నాయిటెంకం శివరామకృష్ణ సోమవారం పరామర్శించి కుటుంబాన్ని ఓదార్చి 50 కిలోల బియ్యం అందజేసి సంతాపం వ్యక్తం చేశారు.ఆయన వెంట తాండ్ర సురేష్,మంతెన రామస్వామి,తాండ్ర రాకేష్,గాజుల అన్వేష్,గడ్డం రాజేష్,సునీల్,వేణు,అంజి,శ్రీకాంత్,భూమయ్య,దేవరాజ్,నరేందర్ తదితరులు ఉన్నారు.

## ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,డిసెంబర్16:(ప్రజాకలం ప్రతినిధి)ప్రజావాణిలో వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల దరఖాస్తులు స్వీకరించారు.ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామ నివాసి బోగ కనకమ్మ తన భర్త భూమయ్య



గ్రామ రెవెన్యూ సహాయకుడిగా ఎలిగేడు మండలంలో పని చేస్తూ డిసెంబర్ 5 2023 నా మరణించాడని,అతని యొక్క గ్రాచ్యుటీ ఇన్సూరెన్స్ ఇంతవరకు రాలేదని దాన్ని త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ పరిపాలన అధికారికి రాస్తూ వెంటనే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.గోదావరిఖని బాపూజీ నగర్ కు చెందిన బోయిని ఓదెమ్మ తన భర్త జూలై 19,2023 నాడు మరణించారని,తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ ప్రజావాణిలో జిల్లా అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురికి శాలువాతో ఘనంగా సన్మానం



ఎండపల్లి, ధర్మారం డిసెంబర్ 16 : ( ప్రజా కలం ప్రతినిధి ) ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రం లో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు సోమవారం రోజున ధర్మారం మండల కేంద్రం లో ధర్మపురి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యశోద అజయ్ ధర్మారం మండల అధ్యక్షులు సోగాల తిరుపతి పాలకుర్తి సాయి లింగమూర్తి పలువురిని గణంగా శాలువాతో సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ల నాయక్ ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆరిగే లింగయ్య డైరెక్టర్ ల ఆధ్వర్యం లో పలువురిని ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగుల వితరణ



డిసెంబర్ 16, ప్రజాకలం ప్రతినిధి. ( వరంగల్/ పర్వతగిరి)ఎంపీపీ ఎస్ ప్రాథమిక పాఠశాల లో నెక్కొండ మండలం అప్పలరావుపేట లో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న శోభారాణి సోమవారం విద్యార్థులకు 30 వేల విలువగల స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమానికి ఎంఈఓ లింగారెడ్డి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్ బాబు, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ వెంకటరమణారెడ్డి, ఉపాధ్యాయులు లలితాదేవి, సుభాషిని, రామస్వామి, నవీన్, ప్రసాద్, కిషన్తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ జాగృతి బృందం చేత కళాజాత ప్రదర్శన

డిసెంబర్ 16, ప్రజాకలం ప్రతినిధి.( వరంగల్/ పర్వతగిరి) వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చౌటపల్లి లో పోలీస్ జాగృతి బృందం చేత కళాజాత ప్రదర్శన




నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి సీఐ రాజగోపాల్, ఏఎస్ఐ రవీందర్ రెడ్డి, సిబ్బంది ఎస్ రాజు, బాబురావు, కళాజాత బృందం సభ్యులు నాగమణి, విలియం, వెంకటేశ్వర్లు, రత్నయ్య, పూల్ సింగ్, నారాయణ, శ్రీనివాస్, విక్రం రాజు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## స్తంభంపల్లి గ్రామ శివారులో గొర్లను ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం

**- గొర్లు మృతి ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన ద్విచక్ర వాహనం**

**- స్వల్ప గాయాలతో బయటపడిన వాహనదారుడు**



ఎండపల్లి,డిసెంబర్ 16:(ప్రజాకలం ప్రతినిధి) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజక వర్గం వెల్గటూర్ మండలం స్థంభంపల్లి గ్రామ శివారులో గొర్ల మందను ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం సుమారు నాలుగు గొర్ల మృతి ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన ద్విచక్ర వాహనం ప్రమాదం నుండి స్వల్ప గాయాలతో బయటపడిన వాహనదారుడు సంఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## పల్లె చుక్కయ్యను పరామర్శించిన అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి

**- 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేత**



అనంతగిరి మండలం డిసెంబర్ 16 (ప్రజాకలం)అనంతగిరి మండలం వెంకట్రాపురం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పల్లె చుక్కయ్యను అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి సోమవారం పరామర్శించారు. ఇటీవల కాలుకు చికిత్స కావడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ఖర్చుల నిమిత్తం 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి హామీ ఇవ్వమన్నట్లుగా చుక్కయ్యకు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే సహకారం, చొరవతో భవిష్యత్తులో పార్టీ పరంగా ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట. మాజీ సర్పంచ్ వేదాంతరావు వెంకన్న ఖానాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు కనగాల వీరయ్య తదితరులు పాల్గొన్నారు

## మధిర భారత రాష్ట్ర సమితి నాయకులకు, పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి

మధిర డిసెంబర్ 16 (ప్రజా కలం ప్రతినిధి) లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత





విధానాలకు నిరసనగా. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కేటీఆర్ పిలుపు మేరకు రేపు ఉదయం 10 గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలను సమర్పించాలని విజ్ఞప్తి కావున మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఐదు మండలాల మరియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు, మాజీ ఎంపీపీలు జడ్పిటిసిలు వివిధ హోదాల్లో ఉన్న ప్రజా ప్రతినిధులు,మాజీ బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఉదయం10 గంటల వరకు మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి చేరుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి.

# వార్త పత్రికకు రూ. 25 వేల ప్రకటన..!!

**- అధికారికంగానా..? అనధికారికంగానా..?**

**- పోలీస్ స్టేషన్లో సదరు పత్రిక సంస్థ పాత్రికేయుని ఫిర్యాదు..!!**

**- మెట్ పల్లిలో చర్చనీయాంశమైన మెప్మా వ్యవహారం**

జగిత్యాల, డిసెంబర్ 16 (ప్రజాకలం జిల్లా ప్రతినిధి ) : మెట్ పల్లి మున్సిపల్ నుండి ఓ వార్త పత్రికకు ప్రకటన పేరిటా రూ. 25 వేలను ఇచ్చారని పట్టణంలో జోరుగా చర్చ జరుగుతోంది. మున్సిపల్ లోని మెప్మా విభాగం నుండి సదరు పత్రికలో పనిచేస్తున్న ఓ పాత్రికేయునికి మెప్మా ఆర్పీల నుండి డబ్బులు వసూలు చేసి రూ. 25 వేలను ముట్ట చెప్పారని, ఈ విషయం బయటికి పొక్కడంతో వ్యవహారం చర్చనీయాంశమైంది. అయితే సదరు పత్రిక పాత్రికేయుడు తాను ఇలాంటి డబ్బులు వసూలు చేయలేదని, తన పేరిట వస్తున్న దుష్ప్రచారంపై కేసు నమోదు చేసి విచారణ జరపాలని కోరుతూ మెట్ పల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడం కోసం మెరుపు. ఈ వ్యవహారంపై స్థానికంగా తెలిసిన సమాచారం మేరకు... మెట్ పల్లి మున్సిపల్ లోని మెప్మా విభాగం నుండి ఈ ప్రధాన పత్రికలో పనిచేస్తున్న ఓ పాత్రికేయుడు తమ సంస్థ నుండి ప్రకటన సేకరణలో తనకు టార్గెట్ పెట్టారని, మున్సిపల్ నుండి తనకు సుమారు రూ. 25 వేల విలువ గల ప్రకటనను ఇవ్వాలని కోరుతూ మెప్మా సిబ్బందిని అడిగినట్లు సమాచారం. అయితే సదరు పాత్రికేయుడు అడిగిన మొత్తాన్ని ఇవ్వడానికి ముందుకు వచ్చిన మున్సిపల్ లోని మెప్మా సిబ్బంది సుమారు రూ. 25 వేలను ముట్ట చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయం ఆ నోట ఈ నోట సదరు పత్రిక పాత్రికేయునికి తెలియడంతో తన పేరిట తప్పుడు ప్రచారం చేస్తున్నారని, తాను ఎవరిని డబ్బులు అడగలేదని, ఎవరి వద్ద డబ్బులు తీసుకోలేదని పేర్కొంటూ, తనపై ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మెట్ పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం మరో విశేషం. ఇదిలా ఉండగా ఈ వ్యవహారంపై మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ ను వివరణ కోరగా ముందుగా డబ్బులు ఇచ్చిన విషయం వాస్తవమేనని చెప్పి, తర్వాత అలాంటిదేమీ లేదని, తన దృష్టికి రాలేదని పేర్కొనడం గమనార్హం. కాగా మెట్ పల్లి మున్సిపల్ లో మెప్మా విభాగంపై ఇలాంటి ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. కొందరు మున్సిపల్ ఆర్పీలు భయపడుకుంటూనే కొందరు విలేకరులకు అనధికారికంగా డబ్బులు ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతూనే ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారుల స్పందించి ఇలాంటి వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై అవసరమైన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## జిల్లాలోని హాస్టల్స్ మరమ్మత్తు పనులు చేపట్టి

# 2 నెలల్లో పూర్తి చేయాలి

**జిల్లాకలెక్టర్ కోయ శ్రీ హర్ష - పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**





పెద్దపల్లి,డిసెంబర్16:(ప్రజాకలం ప్రతినిధి)జిల్లాలో ఉన్న ఎస్సీ,బీసీ సంక్షేమ వసతి గృహాల వద్ద ప్రతిపాదించిన మరమ్మత్తు పనులు 2 నెలలలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జిల్లాలో ఉన్న 13 బీసి,15 ఎస్సీ సంక్షేమ వసతి గృహాల్లో అవసరమైన మరమ్మత్తు పనులు,మౌలిక వసతుల కల్పన ప్రతిపాదనలు పరిశీలించి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని వెంటనే పనులు చేపట్టి రెండు నెలల వ్యవధిలో పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్ ఉన్న కాంపౌండ్ వాల్,ఇతర చిన్న చిన్న పనుల ప్రతిపాదనల పై చర్చించిన కలెక్టర్ నిధులు మంజూరు చేస్తామని,పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అధికారులకు తెలిపారు.గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా బిసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి,ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్,జడ్పి సీఈఓ నరేందర్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అసెంబ్లీ జనరల్ సెక్రటరిగా భూక్య విజేందర్ నాయక్

డిసెంబర్ 16, ప్రజాకలం ప్రతినిధి (వరంగల్ /పర్వతగిరి)


యువజన కాంగ్రెస్ ఎన్నికలో వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అసెంబ్లీ జనరల్ సెక్రటరిగా పర్వతగిరి మండలం అన్నారం పెద్ద తండాకు చెందిన విజేందర్ నాయక్ అత్యధిక మెజారిటీతొ గెలుపొందారు.ఎన్నికైన సందర్భంగా.. మాట్లాడుతూ తనకు ఓట్లు వేసి గెలిపించిన యువతకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు శ్రేయోభిలాషులకు, స్నేహితలకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. యువతకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ



అందేందుకు ప్రయత్నిస్తామని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ప్రభుత్వంపై కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని, ప్రజలు వాటిని నమ్మవద్దన్నారు. సామాన్యుడి సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. గెలుపుకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, కాంగ్రెస్ జిల్లా యువజన ప్రెసిడెంట్ కేఆర్ దిలిప్ రాజ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ పిన్నింటి అనిల్ రావు, సీనియర్ మండల నాయకులు పర్వతగిరి మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, నియోజకవర్గ ప్రెసిడెంట్ ఆవుల పవన్ కళ్యాణ్, వైస్ ప్రెసిడెంట్ బొక్కల ప్రమోద్, మండల ప్రెసిడెంట్ గొడుగు వినయ్ కుమార్ తదితరులకు అభినందనలు తెలిపారు.

## స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ సత్తా చూపిస్తాం

**- చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి**



వికారాబాద్ డిసెంబర్ 16(ప్రజాకలం ప్రతినిధి :) కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన గ్రామాలలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది అని చేవెళ్ల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి పట్లోళ్ల కార్తిక్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన నవాబుపేట్ మండల కేంద్రంలోని మాణిక్య ప్రభు జాతర ఉత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేయించారు.అనంతరం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంముందు జెండా ఎగరవేసి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.నూతనంగా ఏర్పడిన మండల బిఆర్ఎస్ అధ్యక్షులు అంతమొల్ల దయాకర్ రెడ్డికి,కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలలో రోడ్లు పూర్తిగా అద్వానంగా తయారయ్యాయి. ప్రజలను రైతుబంధు, రైతు రుణమాఫీ అంటూ మోసం చేసినట్టుగానే గ్రామాల అభివృద్ధి కూడా కుంటుపడిపోతుంది అన్నారు. స్థానిక ఎమ్మెల్యే అభివృద్ధి పేరుతో పార్టీ ఎలా మారినారో అదేవిధంగా గ్రామాలలో లింక్ రోడ్లు వేయించి మండలాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. అదేవిధంగా నూతనంగా బీఆర్ఎస్ పార్టీలో చేరిన పలువురికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దేశమొల్ల ఆంజనేయులు,మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు పట్లోళ్ల భరత్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం స్టేట్ సెక్రటరీ విజయ్, ముఖ్య సలహాదారు సయ్యద్ గౌస్, వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతికుమార్,వడ్ల పురుషోత్తం, ప్రధాన కార్యదర్శి పోలీస్ మహేష్ రెడ్డి,ఉపాధ్యక్షులు దాస్ గౌడ్, మహేష్,విష్ణు,అమరేందర్ రెడ్డి, మాణిక్ రెడ్డి, విఠల్ రెడ్డి,రామ్ లక్ష్మణ్, మహేష్,కె.రాజు,సంతోష్ కుమార్, శ్రీకాంత్ గౌడ్,సంతోష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ రోడ్డుగా మార్చండి

## పర్వతగిరి నుంచి రెడ్లవాడ వరకు ఆరు కిలోమీటర్ల మేర ఇరుకైన రోడ్డు

**ప్రమాదాల బారిన ప్రయాణికులు, బాటసారులు - ఎమ్మెల్యే నాగరాజు చొరవ చూపాలని వేడుకుంటున్న గిరిజనులు**

డిసెంబర్16, ప్రజాకలం ప్రతినిధి ( వరంగల్/ పర్వతగిరి) పర్వతగిరి మండలంలోని ఇస్లావత్ తండా మీదుగా నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామానికి వెళ్ళేందుకు ఆరు కిలోమీటర్ల రోడ్డు ఉంది. ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ పరిధిలో భూక్యా తండా, ధరంసోత్ తండా, మూడు తండా , మంగలిబోడు తండా, మూడు బీచార్య తండాలు ఉన్నాయి.దశాబ్దాల పాటు అభివృద్ధికి నోచుకోని గిరిజన తండాలు అవి.. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే వారు గుర్తుకు వచ్చి అది చేస్తాం ఇది చేస్తాం అని చెప్పి గెలిచిన తరువాత ఏ నాయకుడు కూడా అటు వైపు కన్నెత్తి చూడరు. అయితే తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత సైతం గిరిజన తండాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. వానొస్తే కనీసం నడిచి వెళ్ళేందుకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో తమ తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని గత బీఆర్ఎస్ పార్టీ నాయకులను కలిసి గిరిజనులు విన్నవించారు. అనేక సందర్భాల్లో ప్రజా ప్రతినిధులను కలిసి మొర పెట్టుకున్నారు. చివరికి 2018-19 సంవత్సరంలో ప్రత్యేక అభివృద్ధి పథకం కింద గ్రామీణ రహదారుల నిర్మాణ పథకం కింద నిధులు విడుదల చేశారు. ఇందులో భాగంగా పర్వతగిరి మండలంలోని హిందూ శ్మశాన వాటిక మూల మలుపు నుంచి ఇస్లావత్ తండా గ్రామం మీదుగా నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వరకు, అలాగే ఇస్లావత్ తండా నుంచి దౌలత్ నగర్ గ్రామం వరకు సింగిల్ రోడ్డు మంజూరు చేసి పనులు పూర్తి చేసి చేతులు దులుపుకున్నారు. కానీ ఇప్పుడు రవాణా వ్యవస్థ మెరుగుపడడంతో రోజు ప్రమాదాలు జరుగుతున్నాయి. లో లెవెల్ కాజ్ వే పూర్తిగా దెబ్బతినడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వరంగల్ జిల్లా నుంచి మహబూబాబాద్ జిల్లాకు వెళ్లేందుకు తక్కువ దూరం ఉన్న రహదారి ఇది. రేయింబవళ్ళు కార్లు, ఆటోలు, లారీలు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు ఈ రోడ్డు గుండా ప్రయాణం సాగిస్తున్నాయి. అయితే సింగిల్ రోడ్డు మూలంగా అనేక మంది ప్రమాదాల బారిన పడి గాయపడుతున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలు కనబడకుండా ఉండడం, మూలమలుపులు తెలియక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అయ్యగారి కుంట, బంజరు దొడ్డి వద్ద మూలమలుపుతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. కుంట కట్ట ఇరుకుగా ఉండడం వల్ల గతంలో ఓ వీఆర్ఏను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిన రోడ్ల అభివృద్ధిని, ప్రస్తుత ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రత్యేక దృష్టి సారించి సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చేందుకు కృషి చేయాలని తండా వాసులు కోరుతున్నారు. అలాగే సంబంధిత శాఖ అధికారులు స్పందించి పర్వతగిరి



మండలంలోని ఇస్లావత్ తండా మీదుగా నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామానికి వెళ్ళే రోడ్డుపై ప్రమాదాల నివారణకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలు తొలగించాలని గిరిజనులు వేడుకుంటున్నారు. అలాగే వరంగల్ నుంచి మహబూబాబాద్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.



# సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక




హైదరాబాద్, డిసెంబర్ 16 (ప్రజాకలం ప్రతినిధి): సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులుగా రామగళ్ళ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మల్లం శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలిగా వేముల పుష్పాలత, సంయుక్త కార్యదర్శిగా దీపక్ కులకర్ణి, గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిధిగా రాసునూరి లక్ష్మణ్ ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు నూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలుకోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు.

సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేయకూడదని అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. రంగారెడ్డి జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులుగా ఎన్నికైన రామగళ్ళ శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మల్లం శ్రీనివాస్, మహిళా ఉపాధ్యక్షురాలుగా వేముల పుష్పలత, సంయుక్త కార్యదర్శిగా దీపక్ కులకర్ణి, గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిధిగా రాసునూరి లక్ష్మణ్ లు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చున్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబందించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1, రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా, స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు. మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు.


సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారు అని అన్నారు. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి, రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి ఎర్రబెల్లి ప్రగతి, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రతిభ కనబర్చి గుర్తింపు తెచ్చుకోవాలి

### క్రీడాకారులకు టీ షర్టు పంపిణీ

### దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ

మదిర డిసెంబర్ 16( ప్రజా కలం ప్రతినిధి) గ్రామీణ యువత విద్యతో పాటు క్రీడా,సాంస్కృతిక రంగాలపై దృష్టి సారించి సమాజంలో తగిన గుర్తింపు తెచ్చుకోవాలన్నారు దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ.సీఎం కప్ మండల స్థాయిలో విజయం సాధించిన దెందుకూరు గ్రామానికి చెందిన క్రీడాకారులు సిఎం కప్ జిల్లా స్థాయి క్రీడలకు సోమవారం వెళుతున్న సందర్భంగా దెందుకూరు మాజీ సర్పంచ్ కోట విజయశాంతి వెంకట కృష్ణ దంపతుల పుట్టినరోజు సందర్భంగా సోమవారం క్రీడాకారులకు టీ షర్ట్ లను అందించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ, ఎంచుకున్న క్రీడలో నైపుణ్యాన్ని సంపాదించుకొని విజయాలు సాధించాలని,రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణిస్తే తగిన గుర్తింపు లభిస్తుందని, ఉద్యోగావకాశాల్లో క్రీడాకారులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.సిఎం కప్ జిల్లా స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలో స్తానం సంపాదించుకొని దెందుకూరు గ్రామానికి పేరుతేవాలని సూచించారు.కార్యక్రమంలో దెందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిటి చిన్ని, ప్రాథమిక పాఠశాల మాజీ విద్యా కమిటీ చైర్మన్ హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.



## రెండవ విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలి

### -బి.యస్.పి పార్టీ డిమాండ్



ఖమ్మం డిసెంబర్ 16(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం నగరంలోని సోమవారం రెండవ విడత దళిత బంధు నిధులు విడుదల చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణి నందు అడిషనల్ కలెక్టర్ శ్రీజ,కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గత ప్రభుత్వం దళిత బందు పైలెట్ ప్రాజెక్టు కింద చింతకాని మండలం ని ఎంపిక చేయడం జరిగింది. గత రెండు సంవత్సరాలుగా అనేకమంది ఎస్సీలు దళిత బంధు నిధులు పూర్తిగా విడుదల కాక ఇబ్బందులు పడుతున్నారు.ఇంకా కొంతమంది దళితులకు దళిత బందు యూనిట్లు మంజూరు కాలేదు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చెరుకుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఉన్న దళితులకు అన్యాయం జరుగుతున్న ఉప ముఖ్యమంత్రి, వాళ్లని పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి చింతకాని మండలంలో పెండింగ్ లో ఉన్న దళిత బంధు నిధులను విడుదల చేసి న్యాయం చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల నాగరాజు, మధిర అసెంబ్లీ అధ్యక్షులు గంధం వంశీ,చింతకాని మండల అధ్యక్షులు ఉసికల నవీన్, రమేష్,వీరబాబు వెంకటేశ్వర్లు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ కాలనీ వాసులను వరద ముంపు నుండి రక్షించేది డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాత్రమే



మధిర డిసెంబర్ 16( ప్రజా కలం ప్రతినిధి)

క్రిందటి కాలం వరదలు వచ్చినప్పుడు బట్టి సేవలు మీ అందరికీ తెలుసు మధిర అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారు డిప్యూటీ సీఎం మల్లు విక్రమార్క హనుమాన్ కాలనీ ముస్లిమ్స్ కాలనీ, ఎంప్లాయిస్ కాలనీ రోడ్డు మార్గాలను, సౌకర్యాలను కల్పించే విధంగా అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని భట్టి తో చర్చించి సదుపాయాలను కల్పించేందుకు సహకరించాలి మల్లాది వాసు నందినమ్మ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు. మధిర మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ కాలనీలో వివిధ పార్టీల నుంచి కౌన్సిలర్ మల్లాది వాసు ఆధ్వర్యంలో భారీ సంఖ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చాలి

### - అజ్మీరా రామ్మూర్తి నాయక్

### - తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



పాలేరు డిసెంబర్ 16(ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండల కేంద్రంలోని సోమవారం రైతులకు ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన విధంగా హామీలను నెరవేర్చాలనీ, డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఐ అనుబంధ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో, కూసుమంచి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని యు డి సి కి అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అజ్మీరా రామ్మూర్తి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎలాంటి ఆంక్షలు లేకుండా రు. 2 లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తామని చెప్పారు కానీ దానిని పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదనీ, పట్టాదారు పాసుపుస్తకాలు లేని వారికి, చనిపోయిన వారికి కూడా వర్తింప చేయడం లేదనీ, వారికి కూడా ఋణ మాఫీ నీ అమలు చేయాలనీ అన్నారు. ఋణ మాఫీ అయిన వారి అకౌంట్ లో డబ్బులను బ్యాంకర్లు హోల్డ్ లో పెడుతూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారనీ ఆరోపించారు. పూర్తి స్థాయిలో అర్హులైన రైతులకు ఋణ మాఫీ వెంటనే అమలు చేయాలి. అదే విధంగా రైతులకు పెట్టు బడి సహాయం క్రింద ప్రకటించిన రైతు భరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లేష్, నరసింహ, మండల నాయకులు శ్రీకాంత్, వీరబాబు, రామ్మూర్తి, మంగిలాల్, యాదగిరి, అరుణ, మాజీ, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లు శంకుస్థాపన చేసిన భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పాలేరు డిసెంబర్ 16 (ప్రజా కలం న్యూస్) కూసుమంచి మండల పరిధిలోని సోమవారం ఎర్రగడ్డ తండాలో అంతర్గత సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన శ్రీ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కృషి తో మంజూరైన ఎన్నార్ఈజీఎస్ అంతర్గత సీసీ రోడ్లకు 25 లక్షల రూపాయలతో మంజూరైన సిసి రోడ్లకు కూసుమంచి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ శ్రీ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధి పథంలో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి బానోతు రామ్ కుమార్ జర్పుల శ్రీనివాస్ నాయక్ మాదాసు ఉపేందర్, కార్యకర్తలు నాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో చిక్కిన మెట్ పల్లి అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారి అఫీసొద్దీన్

మెట్ పల్లి: ప్రతినిధి డిసెంబర్ 16 (ప్రజా కలం) డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఏసీబీకి వలలో చిక్కారు. మెట్ పల్లి డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ హాఫీజుద్దీన్ జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం ఇప్పపెల్లి గ్రామం నుండి మామిడి చెక్కను కామారెడ్డి టౌన్ జిల్లాకు మార్చడానికి అభ్యంతరం లేని సర్టిఫికెట్ జారీ చేయడంలో పల్లపు నరేష్ నుండి రూ. 4500 లంచం డిమాండ్ చేశాడు. దీంతో నరేష్ ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో సోమవారం సాయంత్రం 4గంటలకు రెక్కి నిర్వహించిన ఏసీబి అధికారులు మెట్ పల్లి పట్టణం లోని వెంకట్రావు పేటలో ఎండి హాఫ్ జుద్దీన్ ఇంట్లో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. రసాయన పరీక్షల్లో రెండు చేతులు వేళ్ళు పాజిటివ్ రావడంతో కరీంనగర్ ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరు పరచడం జరిగిందని అధికారులు తెలిపారు.



## చెరువులో మట్టి తీతకు గ్రామస్తుల అభ్యంతరం

శంకరపట్నం: శంకరపట్నం మండలం కేశవపట్నం పెద్ద చెరువులో మట్టి తీయవద్దంటూ సోమవారం గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో గ్రామస్తులు అభ్యంతరం తెలిపారు. ఇటుక బట్టి కోసం మట్టిని అనుమతి ఇవ్వాలంటూ ఓ వ్యాపారి దరఖాస్తు చేసుకోగా.. సోమవారం గ్రామపంచాయతీ అధికారులు గ్రామసభ నిర్వహించగా గ్రామస్తులు అభ్యంతరం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్, గ్రామపంచాయతీ కార్యదర్శి నరసయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభించిన పవర్ లిఫ్టింగ్ జిల్లా అధ్యక్షుడు

### - భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి



ప్రజాకలం ప్రతినిధి భద్రాచలం డిసెంబర్ 16: డిసెంబర్ 16న సీఎం కప్ 2024 లో భాగంగా భద్రాచలం సిటీ సెంటర్ నందు జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలను, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న సీఎం 2024 కప్ లో జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు అత్యధికంగా పాల్గొని జిల్లాస్థాయిలోనూ రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ కనబరచాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గెలుపొందిన క్రీడాకారులకు వేదిక మీద ఉన్నటువంటి ప్రముఖుల చేత మరియు అసోసియేషన్ సభ్యుల చేతుల మీద నుండి సర్టిఫికెట్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, వి మల్లేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు, భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్, లకావత్ వెంకటేశ్వర్లు, పవర్ లిఫ్టింగ్ జిల్లా కార్యదర్శి, జివి రామిరెడ్డి,జిల్లా వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్,జిల్లా కోశాధికారి,మహంతి వెంకటకృష్ణాజి, పట్టణ ప్రముఖ సంఘ సేవకులు, గాదె మాధవరెడ్డి,, నేషనల్ సీనియర్ పవర్ లిఫ్టర్, ఎస్కే అబ్దుల్ ఫరూక్, కావేటి రమేష్ సమీముద్దీన్, భోగాల వీరారెడ్డి, మరియు జిల్లాలోని క్రీడాకారులు, మరియు సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## సంక్రాంతికి విస్తరణ పక్కా

హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచింది. కేబినెట్ 12 మందితో ఏర్పడింది. ఆరు పోస్టులు ఇంకా ఖాళీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా వాటి భర్తీకి లైన్ క్లియర్ అయింది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయింది. ఈ నేపథ్యంలో క్యాబినెట్ బెర్తుల ఖాళీలు భర్తీ చేసేందుకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో కసరత్తు మొదైలంది. కాంగ్రెస్ మార్కు రాజకీయాలు రాష్ట్రంలో ఊపందుకున్నాయి. తాజాగా ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి కేబినెట్ విస్తరణ కోసం అనుమతి తీసుకున్నారు. ఆరుగురి పేర్లు ఖరారు చేసుకుని వస్తారని తెలుస్తోంది. దీంతో ఆశావహులు అలర్ట్ అయ్యారు. మరోవైపు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కూడా మరో జాబితాతో ఢిల్లీ వెళ్లారు. ఆయన ప్రధానంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుతోపాటు మరికొంతమంది కోసం లాబీయింగ్ చేస్తున్నారు. మల్‌రెడ్డి రంగారెడ్డి కూడా భట్టిని కలిశారు. తన పేరు సిఫారసు చేయాలని కోరారని సమాచారం. ఇదిల ఉంటే.. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఢిల్లీలో రచ్చ చేశారు. పార్టీలో పాత వారికన్నా కొత్తవారికి ప్రాధాన్యం ఇస్తున్నారని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస మున్షికి ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్‌ను చంపేయాలని చూస్తున్నారని పేర్కొన్నారు.

## నేడుమంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### - తుంబూరు దయాకర్ రెడ్డి

ఖమ్మం డిసెంబర్ 16( ప్రజా కలం న్యూస్)

ఖమ్మం నగరం మంగళవారం శ్రీనగర్ కాలనీలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం రూరల్ , తిరుమలాయపాలెం మండలాలకు చెందిన సీఎంఆర్ ఎఫ్ లబ్ధిదారుల చెక్కులను మంగళవారం ఉదయం 11గంట లకు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. లబ్దిదారులతో పాటు ఆయా మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొనాలని కోరారు.





## అడ్డగూడూరులో ఘనంగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ జన్మదిన వేడుకలు

### కేకును కట్ చేసిన పట్టణశాఖ అధ్యక్షులు నాగులపెవల్లి దేవగిరి

అడ్డగూడూర్ డిసెంబర్ 16 (ప్రజా కలం ప్రతినిధి)

అడ్డగూడూర్ మండల కేంద్రంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిశోర్ కుమార్ జన్మదిన వేడుకలను సోమవారం రోజున అడ్డగూడూర్ పట్టణశాఖ అధ్యక్షులు నాగులపెల్లి దేవగిరి ఆధ్వర్యంలో ఘనంగా కేకును కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ ఎంతోమంది పేద విద్యార్థులకు తోడ్పాటు కల్పించి ఉన్నత ఉద్యోగాలకు తోడ్పాటు అందించిన యువ నాయకుడు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య,మాజీ ఉప సర్పంచ్ వడకాల రణధీర్ రెడ్డి మండల అధ్యక్షులు పయ్యావుల రమేష్,బిఆర్ఎస్వీ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలెంల అరవింద్, బిఆర్ఎస్ పట్టణశాఖ ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి రవి ,బిఆర్ఎస్ వై పట్టణ అధ్యక్షులు గూడెపు నరేష్ బిఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపు,బాలెంల బాబు మహాజన్ వార్డు మెంబర్లు పురుషోత్తం రెడ్డి,పూజారి సైదులు,గూడెపు రేవతిపరమేష్,బిఆర్ఎస్ మండల పట్టణ నాయకులు బాలెంల అయోధ్య,వరిగడ్డి లోకేష్,బాలెంల పరుశురాములు,బాలెంల రామక్రిష్ణ,బాలెంల నర్సింహ, పయ్యావుల మత్స్యగిరి, పయ్యావుల మహేష్,బాలెంల మల్లయ్య,బాలెంల బాబు,గూడెపు మహేష్,బాలెంల సోమయ్య,బాలెంల మల్లిస్వామి, గజ్జెల్లి బాబు,బోడ చింటు, తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

శామీర్ పేట, డిసెంబర్ 16 ( ప్రజా కలం ప్రతినిధి ) :

అయ్యప్ప స్వామి నామస్మరణతో ఉప్పరపల్లి ప్రాంతం మారు మోగింది. మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలం తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని ఉ ప్పరపల్లి గ్రామానికి కి చెందిన 30 మంది అయ్యప్ప మాల ధారణ స్వాములు 41 రోజు దీక్ష చేపట్టి ఇరుముడి కట్టుకొని శబరిమలకు సోమవారం బయలుదేరారు.



ఉప్పర్ పల్లి గ్రామానికి కి చెందిన 30 మంది అయ్యప్ప స్వాములకు సత్యం గురుస్వామి ఇరుముడులు కట్టగా ఎంతో భక్తిశ్రద్ధలతో శబరిమల యాత్రకు తరలి వెళ్లారు. స్వాములు శబరిమలకు తరలి వెళ్తుండడంతో వారి కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద ఎత్తున తరలి రావడంతో ఆ ప్రాంతం సందడిగా మారింది. ఇరుముడి కట్టుకునే వరకు ఆ ప్రాంతం అయ్యప్ప నామస్మరణ శరణు ఘోషతో మారు మోగింది. ఈ కార్యక్రమంలో లాలయ్య, బలరాం, లక్ష్మీనారాయణ, శేఖర్, బాలు, గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప మహా పడి పూజ

నాగిరెడ్డిపేట్ డిసెంబర్16ప్రజాకలం

గాంధారి మండల కేంద్రంలో సోమవారం అయ్యప్ప మహా పడి పూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన వడ్ల ప్రకాష్ చారి గృహం లో ఈ మహా పడి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప దీక్ష మాలదారులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి తొమ్మిది రకాల అభిషేకాలు నిర్వహించి పూలతో అలంకరణ చేశారు. అనంతరం 18 మెట్లు పూజ చేసి ఒక్కో మెట్టును జ్యోతి వెలిగిస్తూ 18 మెట్ల వరకు జ్యోతి వెలిగించారు. ఈ సందర్భంగా మాల ధరించిన స్వాములు ఆలపించిన భక్తి గీతాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అయ్యప్ప శరణం అయ్యప్ప, హారణామస్మరణ తో మార్మోగింది. ఈ పూజ కార్యక్రమంలో చాలా మంది అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.అనంతరం స్వాములకు భిక్ష చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.






## అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు

### కాంగ్రెస్ నాయకులు జంగం రమేష్ గౌడ్ గజ్వేల్....



గజ్వేల్: 16 డిసెంబర్ ( ప్రజా కలం ప్రతినిధి )

ఇందిరమ్మ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగం రమేష్ గౌడ్ అన్నారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హుల జాబితాను సర్వే చేయడం జరుగుతుందని సర్వే ద్వారా లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించడం జరుగుతుందన్నారు లబ్ధిదారులకు విడతలవారీగా 5 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో అర్హులైన ప్రతివారికి విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరుగుతుందన్నారు. ఎన్నికలు ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తున్నారని డిసెంబర్ 28న రైతు కూలీలకు 12 వేల నగదు ప్రభుత్వ అందిస్తుందన్నారు.

గత పాలనలో మున్సిపాలిటీలో ఐదువేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని మాజీ సీఎం కేసీఆర్ మాట ఇచ్చారని ఏ ఒక్క నిరుపేదకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రమ్మ కమిటీ అధికారి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగం బలరాం గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రశాంతి, లలిత, చంద్రకళ, రాజులు, యూనిస్ తదితరులు పాల్గొన్నారు

## ఐదవ వార్డులో ఇందిరమ్మ ఇంటింటి సర్వే

### -కాంగ్రెస్ నాయకులు బబ్బురి నరేష్ గౌడ్



గజ్వేల్:15 డిసెంబర్ ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లో ఇందిరమ్మ పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని బబ్బురి నరేష్ గౌడ్ అన్నారు. గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హుల జాబితాను సర్వే చేయడం జరుగుతుందని సర్వే ద్వారా లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులకు విడతలవారీగా ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో అర్హులైన ప్రతివారికి విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరుగుతుందన్నారు ఎన్నికలు ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తున్నారని డిసెంబర్ 28న రైతు కూలీలకు 12 వేల నగదు ప్రభుత్వ అందిస్తుందన్నారు గత పాలనలో మున్సిపాలిటీలో ఐదువేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని మాజీ సీఎం కేసీఆర్ మాట ఇచ్చారని ఏ ఒక్క నిరుపేదకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించలేదన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అయిదవ వార్డ్ కౌన్సిలర్ షీర్ల శ్యామల మల్లేష్ యాదవ్ ఇంద్రమ్మ కమిటీ అధికారి కృష్ణంరాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బబ్బురి సౌమ్య, కవిత, మహమ్మద్ తక్యుద్దీన్, ఎల్లేశ్వరం యాదగిరి, జాంగిర్, తదితరులు పాల్గొన్నారు...

## ప్రభుత్వం పేద ప్రజల సమస్యలు పరిష్కరించేంత వరకు ధర్మ సమాజ్ పార్టీ పోరాటం



నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)డిసెంబర్ 16:

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పేద మధ్య తరగతి వర్గాలైన బీసీ,ఎస్సీ,ఎస్టీ , యిబిసి ప్రజలకు విద్యా వైద్యం ఉపాధి భూమి ఇల్లు సాధనకై జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుమన్ మహారాజ్ జిల్లా అధ్యక్షులు మహిపాల్ మహారాజ్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్యను అందించాలి ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందించాలి ప్రజలందరికీ చేసుకోవడానికి వారి వారి అర్హతలను బట్టి ఉపాధి కల్పించాలి.

అర్హులైన వారందరికీ సాగునీటి సౌకర్యంతో ఒక ఎకరం వ్యవసాయ భూమిని ఇవ్వాలి అర్హులైన వారందరికీ 200 గజాల స్థలంలో నాలుగదుల ఇల్లు ని నిర్మించి ఇవ్వాలి. ఈ ఐదు డిమాండ్స్ ని గత నెల రోజు నుండి ప్రభుత్వం ముందు ఉంచుతూ జిల్లా కలెక్టర్ గారికి,ఎం ఆర్ ఓ గారికి వినతిపత్రం ఇచ్చిన, ధర్నాలు నిర్వహించిన, రిలే నిరాహార దీక్షలు చేసిన ప్రభుత్వం ఏలాంటి స్పందన లేదు . అందుకే సోమవారం ఆమరణ నిరాహార దీక్షలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్ ,జిల్లా నాయకులు ప్రశాంత్, మురళి, మండలాల అధ్యక్షులు శుభాష్, గంగాధర్, మహేష్, కైలాష్,నిశాంత్, బిసి సంఘాల వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ గౌడ్,కెవిపిఎస్ గంగాధర్, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షులు లింగన్న,ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి గుప్తా




గజ్వేల్:15 డిసెంబర్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్- ప్రజ్ఞాపూర్ పరిధిలోని డంపింగ్ యార్డ్ ను సోమవారం నాడు పరిశీలించిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్తా. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుజిడిలోని భాగమైన ఎస్టిపి ను సందర్శించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ట్రీట్మెంట్ ప్లాంటును పరిశీలించబడిందన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని చెత్తను తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధానాలను పరిశీలించి అవసరమైన సూచన చేశామన్నారు డంపింగ్ యార్డ్ ఆవరణలో నాటిన ప్రతి చెట్టును కాపాడాలని డంపింగ్ యార్డ్ ఆవరణ మొత్తం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించడం జరిగిందన్నారు డంపింగ్ యార్డ్ కాంపౌండ్ వాల్ చుట్టూ వేసిన కలర్ పెయింటింగ్ సందేశాత్మక చిత్రాలను పరిశీలించడం జరిగిందన్నారు. డంపింగ్ యార్డ్ రోడ్డుకు ఏర్పాటుచేసిన ఇనుప స్వాగత గేటు పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని సూచించామన్నారు. వారి వెంట మున్సిపల్ ఏ ఈ మహేష్, సంతోష్ సిబ్బంది శ్రీను తదితరులు ఉన్నారు.

## క్రీడలలో గెలుపు ఓటములు సహజం

### -జగదేవ్ పూర్ ప్యాక్స్ వైస్ చైర్మన్ కమ్మరి బాల్ రాజు

### -మర్కూక్ మండల స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ చెన్రాజ్ కృష్ణ

గజ్వేల్ నియోజకవర్గం:16 డిసెంబర్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గం మర్కూక్ మండలం ఎర్రవల్లి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఓపెన్ టు ఆల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో భాగంగా గజ్వేల్ నియోజకవర్గం మొత్తంలో 32 జట్లు పాల్గొన్నాయి. 32 జట్లలో సింగటం,ఎర్రవల్లి జట్లు ఫైనల్ కి చేరుకున్నాయి. ఫైనల్ మ్యాచ్ లొ సింగటం,




ఎర్రవల్లి జట్లు తలపడగా ఎర్రవల్లి జట్టు విజయం సాధించింది. మొదటి బహుమతి గ్రీన్ అరోమా, బాబాయ్ కిచెన్ వారు 15000 రూపాయలు ఎర్రవల్లి జట్టుకు అందజేశారు. రెండవ బహుమతి సింగటం కు మర్కూక్ మండల స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ చెన్రాజ్ కృష్ణ 10000 రూపాయలు సింగటం జట్టుకు అందజేశారు. ఈ టోర్నమెంట్ కి ముఖ్య అతిదులుగా జగదేవపూర్ ప్యాక్స్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు, ఎర్రవల్లి మాజీ ఎంపిటిసి తుమ్మ కృష్ణ, ఇటిక్యాల మాజీ ఎంపిటిసి బింగి భాస్కర్, చేబర్తి మాజీ ఉపసర్పంచ్ గుర్రాల స్వామి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఆటలలో గెలుపు, ఓటములు సహజమని గెలిచిన వారు సంతోషపడకుండా, ఓడిన వారు బాద పడకుండా అందరూ ముందుకు కొనసాగాలని అన్నారు. గ్రామాలలో యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి,తల్లితండ్రుల మాట కూడా వినకుండా,మత్తు పదార్థాలకు బానిస అయి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. అలా జరగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో మర్కూక్ మండల స్పోర్ట్స్ క్లబ్ కమిటీ చైర్మన్ చెన్రాజ్ కృష్ణ అధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి యువతను క్రీడలలో తీసుకురావాలని ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్కూక్ మండల స్పోర్ట్స్ కమిటి చైర్మన్ చెన్రాజ్ కృష్ణ, సీనియర్ క్రీడాకారులు మెదక్ సాయికుమార్, అనంతరాములు చారి, ఎర్రవల్లి సీనియర్ క్రీడాకారులు పోన్నోజు శేఖర్, జగదీష్, సందీప్ పాండే, ఆయా గ్రామాల క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ బోరుబావుల కరంట్ బిల్లుల చెల్లింపు లో వెంకంపల్లి ఆదర్శం

నాగిరెడ్డిపేట్ డిసెంబర్16ప్రజాకలం

నాగిరెడ్డిపేట్ మండలంలోని వెంకంపల్లి గ్రామంలో రైతులు తమ వ్యవసాయ కరంటు మోటార్ల బిల్లులు ఒకే సారి చెల్లించి అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలిచారు. ఈ గ్రామంలో సోమవారం రోజున ఒకేరోజులో అందరూ రైతులు సమిష్టిగా 176 వ్యవసాయ విద్యుత్ మోటార్ బిల్లులు చెల్లించినట్లు లైన్ మెన్ మన్సూర్ తెలిపారు. మొత్తం176 బోరు మోటార్లకు సంబంధించిన బిల్లుల అమౌంట్ 64 వేల220, మరియు ఆన్లైన్ పేమెంట్ 1800 రూపాయలు చెల్లించడం జరిగిందని తెలిపారు. గ్రామానికి చెందిన రైతుకు ఇలా సమిష్టిగా ఒకే పర్యాయం లో చెల్లించడం మొదటిసారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లైన్ స్పెక్టర్లు సత్యనారాయణ, ఈశ్వర్ లైన్మెన్ నర్సింలు సిఎల్ అశోక్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే

గజ్వేల్: 16 డిసెంబర్ 2024 (ప్రజా కలం ప్రతినిధి)

గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో క్యాసారం గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి సోమవారం నాడు ఇందిరమ్మ కమిటీ క్యాసరంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ బాబా, వంటేరు కొండల్ రెడ్డి, మహమ్మద్ అజ్గర్, కప్ప భాస్కర్ పాల్గొని వారు మాట్లాడుతూ నిరుపేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలు దశలవారీగా నెరవేరుస్తుందని, ఇల్లు లేని నిరుపేదలకు ప్రజాపాలనలో దరఖాస్తులు పెట్టుకున్నా వారికి ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని, అందులో భాగంగానే ఇంటింటి సర్వేకు వచ్చిన అధికారులకు లబ్ధిదారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లా రెడ్డి, కన్నా యాదవ్, కుమ్మరి శీను, యాదగిరి, మల్లేశం, యాదగిరి, కుమ్మరి శ్రీలత, వడియారం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు

# అది ప్రభుత్వాల భిక్ష కాదు

## -పెన్షనర్లందరికి జాతీయ పెన్షనర్ల దినోత్సవ శుభాకాంక్షలు:ఇంజమూరి రఘునందన్

**హైదరాబాద్, డిసెంబర్ 16 (ప్రజాకలం ప్రతినిధి):** పింఛను లేదా పెన్షన్ అనేది ఒక వ్యక్తి వయస్సు, లేదా ఇతర కారకాల కారణంగా కార్యాలయం నుండి నిష్క్రమించినప్పుడు ఒక సంస్థ లేదా యజమాని రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వవలసిన పెద్ద పారితోషికాన్ని సూచిస్తుంది.

పెన్షన్ అనేది ఒక బహుమానం కాదు. లేదా యాజమాని యొక్క దయాదాక్షిణ్యం కాదు. ఉద్యోగి గతంలో అందించిన సేవలకు ప్రతిఫలంగా యాజమాన్యం ఉద్యోగికి అందించేది మాత్రమే పెన్షన్. ఇది సామాజిక, ఆర్థిక న్యాయాన్ని అందించే ఒక సామాజిక సంక్షేమ ప్రక్రియ మాత్రమే. ఉద్యోగి తన విధినిర్వహణలో తన సంపూర్ణ శారీరక, మానసిక శక్తినంత ధారపోసి, తన యాజమాని కోసం అవిశ్రాంత సేవలు అందించి, ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగికి వృద్ధాప్యంలో అండగా, ఆసరాగా నిలవడం యాజమాన్యం యొక్క కనీస బాధ్యతయే కాదు మానవ ధర్మం కూడా. భారత దేశం పరాయి పాలనలో ఉన్నప్పుడు ఉన్న పెన్షన్ సౌకర్యం స్వతంత్ర భారత దేశంలో కనుమరుగు కావడం, అనంతరం ఇచ్చిన నామమాత్రపు పెన్షన్ లో కూడా వ్యత్యాసము ఉండటం, సీనియర్లకు తీవ్ర నష్టం వాటిల్లిన సందర్భములో భారత డిఫెన్సు సర్వీసులో ఆర్థిక సలహాదారుగా పనిచేసిన డి.కే. నకారా 1972 లో పదవీ విరమణ చేసిన తర్వాత ఆయన తనకు జరిగిన అన్యానికి వ్యతిరేకంగా సుదీర్ఘమైన న్యాయ పోరాటం చేసారు. దివంగత డి.కే. నకారా చేసిన న్యాయ పోరాటం ఫలించినది. భారత దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం కోర్టులో డి.కే. నకారా నాల్గు దశాబ్దాల కిందట విజయం సాధించినారు. ఆనాటి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి స్వర్గీయ వై.వి.చంద్రచూడ్ డి.కే.నకారాకు అనుకూలంగా తీర్పును చెప్పారు. ఆ సందర్భంగా తన తీర్పులో పెన్షన్ అనేది ఉద్యోగుల హక్కు, అది ప్రభుత్వాల భిక్ష కాదు అని వ్యాఖ్యానించారు. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు 17-12-1982 న వెలువరించిన జడ్జిమెంట్తో భారత చరిత్రలో




- ఇంజమూరి రఘునందన్,
సెల్: 9866102962

పెన్షనర్లకు సువర్ణ అధ్యాయము మొదలైంది. అవిశ్రాంత పోరుచేసి వృద్ధాప్యంలో ఆసరాగా పెన్షన్ పొందే హక్కును సాధించిన డి.కే. నకారా భారత పెన్షనర్ల గుండెల్లో నిలిచిపోయారు.

పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్య పరిష్కారమైన దినం స్మృతిగా 1983 నుండి ప్రతీ సంవత్సరము డిసెంబర్ 17 నాడు జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నాము. ఆనాడు దేశవ్యాప్తంగా ఉన్న పెన్షనర్లు స్వర్గీయ డి.కే.నకారాకు నివాలులు అర్పిస్తున్నారు. ఐతే ప్రపంచ బ్యాంకు కనుసన్నలలో నూతన ఆర్థిక సంస్కరణల ఫలితంగా అనుకోని విధంగా మరోమారు పాత పెన్షన్ విధానం దేశవ్యాప్తంగా 01.04.2004 నుండి పెన్షన్ రద్దయినది. మన రాష్ట్రంలో 01.09.2004 నుండి రద్దయినది. దాని స్థానంలో అసంబద్ధ నూతన పెన్షన్ విధానం(సి పి ఎస్) అమలులోకి వచ్చింది. నకారా పోరాట స్ఫూర్తిగా పోరాటాలు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ చేసుకోవలసిన అవసరం ఉంది. అందులో భాగంగానే దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరము సెప్టెంబరు 1 నాడు పెన్షన్ విద్రోహ దినం గా జరుపుకుంటూ ధర్నాలు దీక్షలు చేయడం జరుగుతుంది.

నకారా పోరాట స్ఫూర్తిగా పోరాటాలు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ కోసం



పెన్షన్ పొందే హక్కును సాధించిన డి.కే. నకారా

కంట్రీబ్యూటరి పెన్షనర్ల దీర్ఘకాలిక పోరాటానికి సంపూర్ణ మద్దతును పాత పెన్షనర్లందరము అందిస్తూ డి.కె. నకారా గారికి ఘనంగా నివాళులు అర్పిద్దాం. డిసెంబరు 17 న వృద్ధ పెన్షనర్లను ఘనంగా సన్మానించుకుంటాము. పెన్షనర్లందరం ఐక్యంగా ఉండి పెండింగ్ సమస్యలన్నింటిని సాధించుకుందాం. పెన్షనర్లందరికి జాతీయ పెన్షనర్ల దినోత్సవ శభాకాంక్షలు



## సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### - కేర్ టేకర్ రమేను నిలదీసిన కలెక్టర్

### - ప్రిన్సిపాల్ జగదీశ్వర్ రెడ్డికి షోకాజ్ నోటీసులు..

**యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్ 16 ప్రజాకలం:** భువనగిరి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ హాస్టల్ ను కలెక్టర్ హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇటీవల ప్రభుత్వం నూతన ఫుడ్ మెనూ ప్రకటించిన,భువనగిరి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్లో అధికారులు మాత్రం పాత మెనూ ప్రకారమే భోజనం అందిస్తున్నరు.దీనిపై కలెక్టర్ హనుమంత రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.విద్యార్థులకు నీళ్ల చారుతో భోజనం పెట్టడమేంటి అని కేటాయికర్ రమేష్ ను నిలదీశారు.నూతన మెనూ బోర్డు ఎక్కడ అని ప్రశ్నించారు.ప్రిన్సిపాల్ జగదీశ్వర్ రెడ్డికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా తప్పుదాలకు పాల్పడితే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా ప్రత్యేక సమావేశం నిర్వహించిన డిసి




**మల్కాజిగిరి,డిసెంబర్16, (ప్రజా కలం ప్రతినిధి)** మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని డిప్యూటీ కమిషనర్ రాజు నిర్వహించారు.ప్రజాపాలన పథకంలో భాగంగా ఇండ్ల కొరకు మొత్తము 42 వేల968 దరఖాస్తులు రావడం జరిగిందని ఈ మొత్తం దరఖాస్తులను మొబైల్ యాప్ ద్వారా ఇంటింటికి వెళ్లి పరిశీలించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి డివిజనల్ వారిగా మొత్తం ఆరు బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

సర్వే కోసం వచ్చిన అధికారులకు ప్రజలు సహకరించి అవసరమైన వివరాలలో తెలపాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.సర్వే సిబ్బంది వారికి కేటాయించిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి గుర్తించి నివేదికను అందజేస్తారని ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వేను పూర్తి చేయాలని అధికారులకు ఈ సందర్భంగా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజావాణి కార్యక్రమంలో 10 ఫిర్యాదులు**

సోమవారం సర్కిల్ పరిధిలో ప్రజావాణి కార్యక్రమంలో 10 ఫిర్యాదులు అందాయని ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించింది 1,టౌన్ ప్లానింగ్ సెక్షన్ కు సంబంధించినవి 4,ఆస్తి పరిమళ వివాదానికి చెందింది 2 శానిటేషన్ కు సంబంధించినది 2 ఉన్నట్లు కమిషనర్ తెలిపారు.



## జిహెచ్ఎంసి కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్

**మల్కాజిగిరి,డిసెంబర్ 16 (ప్రజా కలం ప్రతినిధి)** జిహెచ్ఎంసి కమిషనర్ ను సోమవారం కలిసినట్లు వినాయక నగర్ కార్పొరేటర్ రాజలక్ష్మి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ లో గతంలో బడ్జెట్ కేటాయించి పనులు పెండింగ్ ఉన్నాయని గత ప్రభుత్వం లో ఇచ్చిన కొన్ని నిధులను క్యాన్సల్ చేశారని వాటిని మళ్లీ విడుదల చేయాలని వినతి పత్రం అందజేసి కోరామని తెలిపారు.డివిజన్ లో చాలా రోడ్లు ప్రతిపాదన బడ్జెట్ కొరకు పెండింగ్లో ఉన్నాయని వాటిని కూడా పూర్తి చేసేందుకు బడ్జెట్ కేటాయించాలని కమిషనర్ కు ఈ సందర్భంగా తెలిపామన్నారు.


## తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యం,కుటుంబ సంక్షేమ,టెక్నాలజీ శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

**మల్కాజిగిరి,డిసెంబర్16, (ప్రజా కలం ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహను మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సోమవారం కలిసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మల్కాజిగిరి ప్రభుత్వ ఆసుపత్రిని మరిన్ని సదుపాయాలతో పేద ప్రజలకు వైద్యం చేరువయ్యేలా ఆధునిక వసతులతో అనగా ఆపరేషన్ థియేటర్ 5 పడకల డయాసిస్ యూనిట్ ట్రామా కేర్ యూనిట్ సిటీ స్కాన్ సదుపాయాలను డయాగ్నోసిస్టిక్ ల్యాబ్ బ్లడ్ బ్యాంకు తదితర సదుపాయాలను ప్రజలకు ఇబ్బందులు లేకుండా చికెన్ చేసేందుకు అదనంగా మరో భవన సముదాయం నిర్మించాలని కోరడం జరిగిందని,హాస్పిటల్లో సరైన మెంటేస్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని పేషెంట్ అటెండర్ల కొరకు బాత్రూం నిర్మించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించామని ఎమ్మెల్యే చెప్పారు.ఈ విషయాలకు మంత్రి సానుకూలంగా స్పందించి అభ్యర్థనలను పరిశీలించి సంబంధిత అధికారులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశిస్తామని చెప్పినట్లు వారు తెలిపారు.అనంతరం మల్కాజిగిరి ఏరియా ఆసుపత్రిని సందర్శించి సూపర్డెంట్ డాక్టర్ సునీత డాక్టర్ సంగీతలతో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమావేశం అయ్యారు.



## కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది - బండి రమేష్

**కూకట్ పల్లి, డిసెంబర్ 16, ప్రజా కలం ప్రతినిధి:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పార్టీ సీనియర్ కార్యకర్త బాబ్జి కుమార్ కు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ వ్యక్తిగతంగా రూ 50 వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. బాబ్జి ఆరోగ్య పరిస్థితి పై ఆసుపత్రి వర్గాలను అడిగి తెలుసుకున్నారు. బాబ్జి త్వరగా కోరుకునేలా తగు వైద్యం అందించాలని సూచించారు. దీంతోపాటు ఆడుకుంటూ నాలాలో పడి ఆదివారం మృతి చెందిన ఫతేనగర్ డివిజన్ కు చెందిన బాలుడు ముజ్మిల్ తల్లిదండ్రులకు బండి రమేష్ వ్యక్తిగతంగా రూ .10 వేల ఆర్థిక సహాయాన్ని అందించడంతోపాటు జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి రూ.5 లక్షల ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి కార్యకర్తకు పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని, తాను సైతం వ్యక్తిగతంగా వారికి నిరంతరం అందుబాటులో ఉండటంతో పాటు వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, సూరజ్ తివారి, రమేష్, యూసఫ్, శివ చౌదరి, అయాజ్, కిట్టు, రమణ, రజిత, జోజమ్మ తదితరులు పాల్గొన్నారు.



## నాగిరెడ్డిపేట్ లో మానవ హక్కుల

# సహాయ సంస్థా ప్రారంభం



**నాగిరెడ్డిపేట్ డిసెంబర్16ప్రజాకలం** నాగిరెడ్డిపేట్ మండలం లో మానవ హక్కుల సహాయ కేంద్రం సోమవారం ప్రారంభించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఎచ్ ఆర్ సీ ఉపాధ్యక్షుడు మహ్మద్ కలీలుల్లా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మానవులకున్న హక్కుల గురుంచి అవగాహన కల్పించి న్యాయం చేయడమే లక్ష్యమని అన్నారు.

అందుకు ప్రతి గ్రామం నుండి ఒకరు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నియోజక వర్గ ఇంచార్జి చౌదరి శ్రీనివాసరావు, జగన్ రెడ్డి పోచారం, చీనూర్ నుండి గంపల వెంకన్న, వదల్ పర్తి నుండి మున్నారు రాజు, గోపాల్ పెట్ నుండి బాబూరావు, నాగిరెడ్డిపేట్ నుండి మంగలి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అండగా నిలిచిన మ్యాకల కనకయ్య ముదిరాజ్

**గజ్వేల 15 డిసెంబర్ 2024 ( ప్రజా కలం ప్రతినిధి )** గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలం నర్సన్నపేట గ్రామంలో గత వారం రోజుల ఎంబరి సంగయ్య అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు తాజా మాజీ జడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం తాజా మాజీ సర్పంచ్ మాధవి రాజి రెడ్డి కనకయ్య మహేష్ వున్నారు



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com